




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక :125 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 7 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :125 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 7 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur







# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- ఈ నెల 8న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
- ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత



**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు.

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# దేశంలోకి హెచ్ఎంపీవీ వైరస్ కలకలం..

- కర్ణాటక, గుజరాత్‌లలో ముగ్గురికి వైరస్
- బాధితులంతా ఏడాదిలోపు చిన్నారులే
- ధ్రువీకరించిన ఐసీఎంఆర్
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

**పెన్ పవర్ డెస్క్:**చైనాలో హెచ్ఎంపీవీ కలకలం సృష్టిస్తోన్న వేళ.. భారత్‌లో ఆ వైరస్‌ను గుర్తించారు. కర్ణాటకలో రెండు కేసులు వెలుగు చూసినట్లు ఐసీఎంఆర్ వెల్లడించింది. గుజరాత్‌లో ఒక కేసు నమోదైంది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ నిర్ధరణ కాగా.. అహ్మదాబాద్‌లో రెండు నెలల బాలుడికి వైరస్ సోకినట్లు తేలింది. "దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ

వివరాలు 2లో..

## షేక్ హసీనాపై మరోసారి వారెంట్ జారీ చేసిన బంగ్లాదేశ్ కోర్టు

- షేక్ హసీనాతో పాటు 12 మంది పేర్లను చేర్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆఫ్ బంగ్లాదేశ్
- కోర్టు ఎదుట హాజరు కావడానికి ఫిబ్రవరి 12 వరకు గడువు
- గత అక్టోబర్‌లో మొదటిసారి నోటీసులు జారీ చేసిన కోర్టు



**పెన్ పవర్ డెస్క్:**బంగ్లాదేశ్‌లో పలువురి అదృశ్యం, హత్యలకు సంబంధించి ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాపై బంగ్లాదేశ్‌కు కోర్టు ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసీటీ) ఈరోజు మరో వారెంట్ జారీ చేసింది. ఇందులో

వివరాలు 2లో..

## పవన్ 'సీజ్ ద షిప్'కు మోక్షం

- కాకినాడ తీరం నుంచి వెళ్లేందుకు స్టెల్లాకు అనుమతి ఇచ్చామన్న కలెక్టర్ షాన్ మోహన్
- 55 రోజులుగా కాకినాడ తీరంలోనే స్టెల్లా నౌక
- తనిఖీలో రేషన్ బియ్యం ఉండటంతో 'సీజ్ ద షిప్' అంటూ ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:**కాకినాడ సముద్రతీరంలో గత 55 రోజు లుగా నిలిచిపోయిన స్టెల్లా ఎల్ నౌకకు ఎట్టకేలకు మోక్షం లభించింది. బియ్యం అక్రమ రవాణా నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'సీజ్ ద షిప్' అంటూ నాడు ఆదేశించడం రాష్ట్ర వ్యాప్తంగా

వివరాలు 2లో..




## వైసీపీ నేత తురకా కిశోర్ కు 14 రోజుల రిమాండ్

- గతంలో టీడీపీ నేతలపై దాడి
- హైదరాబాదులో తురకా కిశోర్ అరెస్ట్
- కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:**గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు బుద్ధా వెంకన్న, బొండా ఉమలపై మాచ ర్లలో దాడి చేసిన వైసీపీ నేత తురకా కిశోర్ ను పల్నాడు పోలీసులు హైదరాబా దులో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తురకా కిశోర్ ను పోలీసులు నేడు మాచర్ల కోర్టులో హాజరుపరిచారు.

వివరాలు 2లో..



## ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరి డేటా తీసుకోండి.. ట్రాక్ చేయండి..

## కేంద్రం ఆదేశాలు

- హెచ్ఎంపీవీ కేసులు... అధికారులకు ఢిల్లీ మంత్రి కీలక ఆదేశాలు
- వైరస్ వ్యాప్తి చెందితే తీసుకోవాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రులకు ఆదేశాలు
- కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రదింపులు జరపాలని ఢిల్లీ ఆరోగ్య శాఖకు ఆదేశం
- వైరస్ విషయంలో ఆదేశాలు, సూచనల కోసం ఫోన్లో సంప్రదించవచ్చునని సూచన

వివరాలు 2లో..



## రఘురామ నివాసంలో కార్యకర్తలతో భేటీ అయిన నారా లోకేశ్




- ఉండి నియోజకవర్గంలో నారా లోకేశ్ పర్యటన
- రఘురామ నివాసంలో టీడీపీ కార్యకర్తలకు దిశానిర్దేశం
- కార్యకర్తలకు అత్యంత విలువనిచ్చే పార్టీ టీడీపీయేనని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండి నియోజకవర్గ పర్యటనలో భాగంగా అమిరంలోని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసాన్ని మంత్రి లోకేశ్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పార్టీ కార్యకర్తలతో లోకేశ్ మాట్లాడుతూ... నాయకుల పర్యటనల్లో ఎటువంటి హంగు, ఆర్భాటాలు వద్దని స్పష్టం చేశారు. అహంకారం , విచ్చలవిడితనం ప్రజలు అంగీకరించరని పేర్కొన్నారు. "జగన్ హయంలో జరిగిన విధ్వంసం వలన రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగింది. నెలకి రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్ తో రాష్ట్రం నడుస్తుంది.

వివరాలు 2లో..

## మందు పాతర పేల్చిన మావోయిస్టులు... 9 మంది జవాన్లు మృతి

- చత్తీస్ ఘడ్ లో మావోయిస్టుల ఘాతుకం
- జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేసిన మావోలు
- ప్రాణాలు కోల్పోయిన 10 మంది జవాన్లు



**పెన్ పవర్ డెస్క్:**గత కొన్ని నెలలుగా భద్రతాబలగాల చేతిలో ఎదురుదెబ్బలు తింటున్న మావోయిస్టులు ఈరోజు రెచ్చిపోయారు. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో ఘాతుకానికి పాల్పడ్డారు. సుకుమా జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు సంభవించిన సమయంలో వాహనంలో 15 మంది జవాన్లు ఉన్నారు.

## ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారు



- భారత్ లోనూ హెచ్ఎంపీవీ కేసుల కలకలం
- బెంగళూరులో ఇద్దరికి పాజిటివ్
- ఈ వైరస్ ను 2001లోనే గుర్తించారన్న కేంద్ర ఆరోగ్యమంత్రి
- అయినప్పటికీ అప్రమత్తంగానే ఉన్నామని వెల్లడి

వివరాలు 2లో..

## కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చిన ఏసీబీ

- ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న ఏసీబీ
- ఏసీబీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశం
- న్యాయవాదిని అనుమతించకపోవడంతో ఈరోజు విచారణకు హాజరుకాని కేటీఆర్

వివరాలు 2లో..




## త్వరలోనే భారత్ కు బుల్లెట్ రైలు సాకారం అవుతుంది




**పెన్ పవర్ డెస్క్:**చర్లపల్లి రైల్వే టర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించారు పీఎం మోడీ. సోమవారం ( జనవరి 6, 2025 ) ఢిల్లీ నుంచి ప్రధాని మోడీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ప్రధాని మోడీ. దేశంలో మెట్రో వెయ్యి కిలోమీటర్లు దాటిందని.. కోట్లాదిమంది

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# భారత్ లో తగ్గిన పేదరికం...

భారత్ అభివృద్ధి చెందుతున్న భారత్ కాదు.. ఇప్పుడు అభివృద్ధి చెందిన భారత్. కొన్నేళ్లపాటు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తింపు పొందింది. గతంలో ఎన్‌సీఏఈఆర్ ఓ నివేదిక విడుదల చేసింది. తాజాగా ఎస్‌బీఐ కూడా ఈమేరకు నివేదిక సమర్పించింది.దశాబ్దాల కాలంలో భారత్ పేద దేశంగా గుర్తింపు పొందింది. ఇప్పటికీ పిల్లలు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారు. నాలుగేళ క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా కారణంగా చాలా మంది జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియాఇర్వహించిన సర్వేలో భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. మేరకు నివేదిక తాజాగాడుదల చేసింది. 2024లో దేశంలో పేదరిక రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోవడంతో, ఎస్‌బిఐ అధ్యయనం కూడా దేశంలో తీవ్రమైన పేదరికం కనిష్టస్థాయికి తగ్గినట్లు స్పష్టం చేసింది. ఇది "సమగ్ర స్థాయిలో" భారతదేశంలో పేదరికం రేట్లు ఇప్పుడు 4-4.5 శాతం పరిధిలో ఉండవచ్చు. భావిస్తున్నాం. దీంతో దాదాపు తీవ్రమైన పేదరికం అత్యల్ప స్థాయిలో ఉంది అని అధ్యయనం పేర్కొంది.కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్) నివేదిక ఆధారంగా గత కొన్నేళ్లలో గ్రామీణ, పట్టణ పేదరిక స్థాయిలలో గణనీయమైన తేడాలు వచ్చాయని ఎస్‌బిఐ సర్వే హైలెట్ చేసింది. సర్వే ప్రకార గ్రామీణ పేదరికం 2024 ఆర్థిక సంవత్సరంలో 4.86 శాతంగా అంచనా వేయగా, ఇది 2023 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతంగా, 2012 ఆర్థిక సంవత్సరంలో 25.7 శాతం కంటే గణనీయంగా తగ్గింది. గడిచిన 12 ఏళ్ల క్రితం భారత్‌లో పేదరికం 21.2 శాతంగా ఉందని.. అది 2022?24 నాటిక ఏకంగా 12.7 శాతం మేర పడిపోయి 4.86 శాతానికి తగ్గినట్లు తెలిపింది. 2022? 24 లో దేశంలో పేదరికం 4.86 శాతంగా నమోదైనట్లు తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. ఈ వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం దేశంలో 2004?05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. ఇక 2011? 12 నాటికి అది 21.2 శాతానికి పడిపోయింది. తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ విజృంభించడం, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా గ్రామీణ వ్యసాయంపై కరోనా ప్రభావంత అంతగా లేదు. దీంతో పేదరిక 2022?24 నాటికి 4.86 శాతానికి తగ్గిందని వెల్లడించింది.ఇక ఇటీవల నీతి ఆయోగ్ నిర్వహించిన సర్వే కూడా దేశంలో పేదరికం 5 శాతం తగ్గినట్లు తెలిపింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే (ఐహెచ్‌డీఎస్) ఇటీవల పూర్తి చేసిన వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఐహెచ్‌డీఎస్ నివేదిక ప్రకారం దేశంలో 2004- 05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. అది 2011- 12 వచ్చే నాటికి 21.2 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపింది. అయితే అలాంటి సవాళ్లు ఎదురైనా 2011-12 నుంచి చూసుకుంటే 2022- 24 వచ్చే నాటికి దేశంలో పేదరికం 8.5 శాతానికి పరిమితమైనట్లు నివేదిక తెలిపింది.అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011?12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004?05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011?12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది.గ్రామీణ పేదరికం తగ్గడానికి ఎస్‌బీఐ కొన్ని కారణాలను తెలిపింది. పేదలకు ప్రభుత్వం మద్దతు తెలిపింది. అదే విధంగా డీబీటీ, ప్రభుత్వ మద్దతు ధరల్లో మార్పు, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, రైతుల ఆదాయం పెంచడం వంటి కారణాలతో గ్రామీణ పేదరికం తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వాలు కూడా పేదలకు సంక్షేమం కోసం పని చేస్తుండడం, విరివిగా రుణాలు అందిస్తుండడం కారణంగా కూడా పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వెల్లడించింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011-12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004-05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011-12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. మరో వైపు దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిందని ప్రధాని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉన్నదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశాభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు.

# దేశంలోకి హెచ్ఎంపీవీ వైరస్ కలకలం..

- మొదటి పేజీ తరువాయి

పర్యవేక్షణలో భాగంగా ఈ రెండు కేసులు వెలుగు చూశాయి" అని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని, దానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయని తెలిపింది. దీనిపై ఆందోళన అవసరం లేదని పేర్కొంది. కాగా.. బెంగళూరులో మూడు నెలల చిన్నారి వైరస్ నుంచి కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా.. మరో చిన్నారి చికిత్స పొందుతోంది.ఇదిలాఉంటే.. రాజస్థాన్‌కు చెందిన రెండునెలల బాలుడు శ్వాసకోశ సమస్యలతో అహ్మదాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరాడు. పరీక్షించిన వైద్యులు హెచ్ఎంపీవీ (%నవీూఎ%) పాజిటివ్‌గా గుర్తించారు. అయితే, డిసెంబర్ 26న దీనిని గుర్తించినప్పటికీ.. ఈ విషయాన్ని సదరు ప్రైవేటు ఆసుపత్రి ఆలస్యంగా తెలియజేసిందని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ వైద్యాధికారి భావిన్ సోలంకీ వెల్లడించారు. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచామన్నారు. హెచ్ఎంపీవీ బయటపడిన నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్ పాటిల్ వెల్లడించారు. అయితే వైరస్ వెలుగు చూసిన దేశాల్లో వీరి కుటుంబాలు ఎలాంటి ప్రయాణాలు చేయలేదని తెలిపింది. చైనాలో కనిపించిన రకం ఇదీ ఒకటేనా..? కాదా..? తెలియాల్సి ఉంది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారినపడే అవకాశాలు ఎక్కువ.చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలతో
భారత్ ఇప్పటికే అప్రమత్తమైంది. ఇటీవలే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్‌ఫ్లూయెంజా, ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తుచర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధచోట్ల ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

# పవన్ 'సీజ్ ద షిప్'కు మోక్షం

- మొదటి పేజీ తరువాయి

హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే. నౌకలో అధికారులు గుర్తించిన రేషన్ బియ్యం అన్ లోడ్ చేసే ప్రక్రియ పూర్తి కావడంతో పాటు నౌక నిలిపినందుకు చెల్లించాల్సిన యాంకరేజ్ చార్జి, కార్గో నౌకలోకి ఎక్కించినందుకు కట్టాల్సిన ఎక్స్ పోర్టు రుసుము పోర్టు అథారిటీకి స్టెల్లా నౌక స్టీమర్ ఏజెంట్ చెల్లించి నోడ్యూస్ ధ్రువీకరణ పొందడంతో కస్టమ్స్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు. దీంతో స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరం వెళ్లడానికి అడ్డంకులు తొలగిపోయాయి. ఈ విషయాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆదివారం ధ్రువీకరించారు. స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిక్ దేశ వాణిజ్య కేంద్రం కొటోనౌ పోర్టుకు బయలుదేరేందుకు అనుమతి ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

# రఘురామ నివాసంలో కార్యకర్తలతో భేటీ అయిన నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచాం, దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తున్నది మనమే. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే అన్న క్యాంటీన్లు తెరిచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం.ఇచ్చిన ప్రతి హామీ క్రమపద్ధతిలో అమలుకు కృషిచేస్తున్నాం. మనల్ని ప్రశ్నించే హక్కు జగన్ కు లేదు" అని స్పష్టం చేశారు.

**టీడీపీలోనే కార్యకర్తలకు పెద్దపీట**

కార్యకర్తలకు టీడీపీ ఇచ్చే ప్రాధాన్యత ఇతర ఏ పార్టీ ఇవ్వదు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. ఈసారి కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సాయం అందిస్తాం. కార్యకర్తల ఆరోగ్యం కోసం కూడా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. కార్యకర్తల పిల్లల ఉద్యోగాల కోసం కూడా పార్టీ కార్యాలయం ద్వారా సాయం అందించేలా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. గత ఐదేళ్లలో చట్టాన్ని అతిక్రమించి అరాచకాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం.
మరో నెల రోజుల్లో అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం. గత ఐదేళ్లు క్షేత్ర స్థాయిలో పని చేసిన వారికే ప్రాధాన్యతనిస్తాం. గ్రామ స్థాయి కార్యకర్త పొలిట్ బ్యూరో స్థాయికి తీసుకెళ్లేలా ఒక ఆలోచన చేస్తున్నాం. అందరూ ఒప్పుకుంటే దానిపై నిర్ణయం తీసుకుంటాం.
రెండు పర్యాయాలు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఉన్న పదవి నుంచి వైదొలగి ఒక టర్మ్ ఖాళీగా అయినా ఉండాలి. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుంటే నేను , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వచ్చే విడత పదవి తీసుకోకుండా సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం పనిచేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా క్షేత్ర స్థాయిలో పనిచేసే వారు పొలిట్ బ్యూరో వరకూ వచ్చే అవకాశం ఉంటుంది. దీనిపై పార్టీలో నిరంతరం చర్చ జరగాలి. అప్పుడే పార్టీ పది కాలాలపాటు వర్ధిల్లుతుంది.

**శ్రీనివాసవర్మ గృహాన్ని సందర్శించిన లోకేశ్**

రఘురామ నివాసం నుంచి భీమవరంలోని కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ గృహాన్ని మంత్రి లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఇంటి దగ్గర మూడు పార్టీల కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "రాష్ట్రంలో గత అరాచక పాలన అంతమొందించేందుకు అన్ కండిషనల్ గా ఎన్డీయే కి మద్దతు పలికాం. అందుకే రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం కూడా సహకరిస్తుంది. రాజమండ్రి సభలో ప్రధాని ఎన్ని సీట్లు గెలుస్తాం అని అడిగితే 22 ఎంపీ సీట్లు గెలుస్తాం అని చెప్పాను, 21 సీట్లు గెలిచాం.
నాటి సైకో పాలనలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు నాయకులు నలిగిపోయారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది. దేశ సమగ్రత కోసం అందరూ కలిసి పనిచేయాలి. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు అందరూ ప్రధాని నాయకత్వాన్ని బలోపేతం చేయాలి" అని లోకేశ్ కోరారు. ఈ సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజనేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్ (కైకలూరు) తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే భారత్ కు బుల్లెట్ రైలు సాకారం అవుతుంది

- మొదటి పేజీ తరువాయి

ప్రజలకు మెట్రో సేవలు అందిస్తోందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని.. దేశంలో కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని,త్వరలోనే భారత్ కు బుల్లెట్ రైలు సాకారం అవుతుందని అన్నారు ప్రధాని మోడీ.వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకెళు_తున్నామని... నాలుగు విభాగాల్లో రైల్వేను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మౌలిక వసతులు, ప్రయాణికుల సదుపాయాలు, మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, ఉపాధి కల్పన కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భారత రైల్వేకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని.. కోట్లాది మందిని వందే భారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని అన్నారు. 180 కిలోమీటర్ల వేగంతో వందే భారత్ స్లీపర్ కోచ్ ట్రయిల్ రన్ నడిచిందని అన్నారు మోడీ.
సోలార్ స్టేషన్ గా చర్లపల్లి టర్మినల్ ను అభివృద్ధి చేశారని.. ఔటర్ రింగ్ రోడ్డుకు ఇది సమీపంలో ఉందని అన్నారు మోడీ. తెలంగాణ ప్రగతిలో చర్లపల్లి రైల్వే టర్మినల్ అత్యంత కీలకంగా మారబోతోందని.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు అవసరమని అన్నారు.

## ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరి డేటా తీసుకోండి..

# ట్రాక్ చేయండి..

**పెన్ పవర్ డెస్క్:**దేశంలోని రెండు రాష్ట్రాల్లో హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. బెంగళూరులో రెండు, గుజరాత్‌లో ఒకటి నమోదైంది. దీంతో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ్ఎంపీవీ విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలకు ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆదేశాలు జారీ చేశారు.ఒకవేళ హెచ్ఎంపీవీ వ్యాప్తి చెందితే తీసుకోవాల్సిన చర్యలపై అన్ని ఆసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ మంత్రి భరద్వాజ్ సూచించారు. ఈ వైరస్ కట్టడికి సంబంధించిన అంశాలపై ఢిల్లీ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఎప్పటికప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రదింపులు జరపాలన్నారు.
ఈ హెచ్ఎంపీవీ వైరస్‌కు సంబంధించి ఎలాంటి ఎలాంటి కొత్త విషయాలు తెలిసినా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఎలాంటి ఆదేశాలు, సూచనలు కావాలన్నా తనను వెంటనే ఫోన్లో సంప్రదించవచ్చన్నారు. ప్రతిరోజు మూడు ఆసుపత్రులను తనిఖీ చేసి సంబంధిత నివేదికలను తనకు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు.

## షేక్ హసీనాపై మరోసారి వారెంట్ జారీ చేసిన బంగ్లాదేశ్ కోర్టు

- మొదటి పేజీ తరువాయి

షేక్ హసీనాతో పాటు మరో పన్నెండు మంది పేర్లను చేర్చింది. కోర్టు ఎదుట హాజరు కావడానికి వారికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు ఇచ్చింది.షేక్ హసీనా రక్షణ సలహాదారు, మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్దిఖీ, మాజీ ఐజీ బెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ మానిటరింగ్ సెంటర్ డీజీ జియావుల్ అహ్‌సాన్ తదితరులు ఉన్నారు. షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి వచ్చిన తర్వాత ఆమెకు వారెంట్ జారీ కావడం ఇది రెండోసారి. గత ఏడాది అక్టోబర్‌లో మొదటిసారి నోటీసు జారీ అయింది.ఈసారి షేక్ హసీనాకు వారెంట్ జారీ చేసిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్... ఇంటర్‌పోల్ సాయం కూడా కోరింది. మొదటిసారి నోటీసులు జారీ చేసినప్పుడు నవంబర్ 18న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ విచారణకు హాజరు కాలేదు. దీంతో ఐటీసీ మరోసారి నోటీసులు జారీ చేసింది.

# ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారు

**పెన్ పవర్ డెస్క్:**ఇతర దేశాల్లో అలజడి సృష్టిస్తున్న హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమా వైరస్) భారత్ లోనూ ఉనికిని చాటుకోవడం పట్ల కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించారు. హెచ్ఎంపీవీ వైరస్ పై ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదని అన్నారు. ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారని వెల్లడించారు. 2001లోనే హెచ్ఎంపీవీ వైరస్ ను గుర్తించారని వివరించారు. అయినప్పటికీ, ఈ వైరస్ పట్ల అప్రమత్తంగానే ఉన్నామని నడ్డా స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.
ఈ హెచ్ఎంపీవీ వైరస్ అంశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా పరిశీలిస్తోందని తెలిపారు. దేశంలో హెచ్ఎంపీవీ కేసులపై ఐసీఎంఆర్ సమీక్షిస్తోందని అన్నారు. చైనా సహా పొరుగు దేశాల్లో పరిస్థితిని గమనిస్తున్నామని నడ్డా చెప్పారు.

# వైసీపీ నేత తురకా కిశోర్ కు 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

తురకా కిశోర్ కు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దాంతో పోలీసులు కిశోర్ ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు.
ఎన్నికల తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిన తురకా కిశోర్... బెంగళూరులోని తన సోదరుడు శ్రీకాంత్ వద్ద ఉంటున్నాడు. అయితే, హైదరాబాదులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వచ్చి పోలీసులకు పట్టుబడ్డాడు. కిశోర్ పై 7 హత్యాయత్నం కేసులు, మరో 7 ఇతర కేసులు ఉన్నాయి.

# కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చిన ఏసీబీ

**పెన్ పవర్ డెస్క్:**ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 9వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. గచ్చిబౌలి ఓరియన్ విల్లాలో కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు అందించారు. ఏసీబీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సదరు దర్యాప్తు సంస్థ తన తాజా నోటీసుల్లో పేర్కొంది.కేటీఆర్ ఈరోజు ఏసీబీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యేందుకు వచ్చారు. ఆయన తన న్యాయవాదితో కలిసి విచారణకు హాజరు కావాలని భావించారు. అయితే ఏసీబీ అధికారులు ఆయనను లోనికి అనుమతించలేదు. ఒక్కరినే విచారిస్తామని, న్యాయవాదిని అనుమతించేది లేదని చెప్పారు. దీంతో కేటీఆర్ విచారణకు హాజరు కాకుండానే వెనక్కి వెళ్లారు. దీంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

## బెంగళూరులో హెచ్ఎంపీవీ కేసులు...

# ఐసీఎంఆర్ స్పందన

కరోనా మహమ్మారి దెబ్బకు హడలిపోయిన ప్రపంచ దేశాలను మరో వైరస్ కలవరపెడుతోంది. దాని పేరు హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమా వైరస్). చైనాలో ఈ వైరస్ తీవ్రస్థాయిలో ప్రబలుతోందంటూ ఇటీవల కథనాలు వచ్చాయి. తాజాగా, భారత్ లోనూ హెచ్ఎంపీవీ వైరస్ కలకలం రేగింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్ఎంపీవీ వైరస్ సోకినట్టు తేలింది. ఈ నేపథ్యంలో భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఆసక్తికరంగా స్పందించింది. ప్రపంచ దేశాల్లోనే కాకుండా, భారత్ లోనూ ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని వెల్లడించింది. అయితే, ఇటువంటి శ్వాస సంబంధిత అనారోగ్యాలను ఎదుర్కొనేందుకు భారత్ అన్ని విధాలా సంసిద్ధంగా ఉందని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. హెచ్ఎంపీవీ సోకిన వారిలో ప్రధానంగా శ్వాస సంబంధిత సమస్యలు వస్తున్నట్టు ఇతర దేశాల్లో నమోదైన కేసుల ద్వారా అర్థమవుతోందని పేర్కొంది. తమ వద్ద అందుబాటులో ఉన్న డేటా మేరకు భయాందోళనలు కలిగించే స్థాయిలో పరిస్థితులేమీ లేవని ఐసీఎంఆర్ వెల్లడించింది. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని వైపుల నుంచి పరిస్థితులను నిశితంగా గమనిస్తోందని తెలిపింది. తాము కూడా ఏడాది పొడవునా హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తిపై ఓ కన్నేసి ఉంచుతామని పేర్కొంది.

# గోలి శ్యామలను అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 6 :**విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు బంగాళాఖాతంలో వారం రోజులపాటు 150 కిలో మీటర్లు ఈది ఘనతను సాధించిన కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన శ్రీమతి గోలి శ్యామలను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఘనంగా సత్కరించారు. వయసుతో నిమిత్తం లేకుండా విశాఖలో మొదలుపెట్టి ఈదుకుంటూ విజయవంతంగా కాకినాడకు చేరుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆమెకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. సముద్రాలను ఈదడం హాబీగా పెట్టుకున్న ఆమె ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ కొనియాడారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## కోడిపందాలపై దాడి ఆరుగురు అరెస్ట్



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 6:** మండలంలోని ర్యాలి గ్రామ శివారులో కోడిపందాలు జరుగుతున్నాయని. ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ కు విశ్వసనీయ సమాచారం రావడంతో స్టేషన్ ఎస్ఐ ఎస్ రాము తన సిబ్బందితో కోడిపందాల స్థావరంపై దాడి చేయగా ఈ దాడులో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేయగా, రెండు కోళ్లు, రెండు కత్తులు,3100 రూ, స్వాధీన పరుచుకుని ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పాల్గొన్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 6 :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో,జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమమునకు 49 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు.

ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



# పీజీఆర్ఎస్ కు 339 అర్జీలు



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 6 :**ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిపరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జేడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణబీ కేవీఎస్ఈజెడ్ ఎస్డీసీ కేవి.రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు,టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం–339 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులకు నాణ్యతతో సత్వర పురస్కారం చూపలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. శాఖల వారీగా అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేద్దాం...



### ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జనవరి 6.** దేశ సమర్థ నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 8వ తేదీన విశాఖ జిల్లా అచ్యుతాపురంలో జరిగే భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలు గురించి విశాఖపట్నం సర్క్యూట్ హౌస్ లో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశంలో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెనాయుడు, సత్యకుమార్ యాదవ్, ఎంపీలు ఎమ్. భరత్, సి.ఎం రమేష్, ప్రభుత్వ విప్ గణ బాబు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, చైర్మన్ లు గండి బాబ్జి, ప్రణవ గోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గంగవరం ,పెన్ పవర్, జనవరి 6:**పెన్ పవర్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను గంగవరం ఎస్ఐ బి వెంకటేష్ సోమవారం ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ రత్నం ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ క్యాలెండర్ ఆవిష్కరించి పెన్ పవర్ ద్వారా ప్రజా సమస్యలు వెలుగులోనికి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సూర్యనారాయణ ,గంగవరం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు జయకృష్ణ పట్నాయక్, జర్నలిస్ట్ డాక్టర్ ఉదయ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ అధికారులు





**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 6:**గోపాలపురం కరిచర్లగూడెం గ్రామాల మధ్య మాతంగమ్మ మెట్ట వద్ద ఉన్న రైస్ మిల్లులో అక్రమ బియ్యం,పిడిఎఫ్ రైస్ ఉన్నట్లుగా వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు విజిలెన్స్ డిఎస్ పి ఎస్. తాతారావు తెలిపారు. డీఎస్పీ తాతారావు తెలిపిన వివరాల ప్రకారం పాత్రికేయులతో మాట్లాడుతూ సోమవారం మండలంలో కోమటి కుంట శివారులో గల మాతంగమ్మ తల్లి రైస్ మిల్లు వ్యాపార భాగస్వాముల మధ్య వర్గ విభేదాలు తలెత్తడంతో మిల్లు లో పిడిఎఫ్ రైస్ ఉన్నట్టు, అక్రమ బియ్యం రవాణా అవుతున్నట్లుగా, ఫిర్యాదుల రావడంతో మండల తాసిల్దార్ కే. అజయ్ బాబు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు తెలియ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ ఆంజనేయులు, సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ శ్రీరామ్, విజిలెన్స్ సిఐ గోపాలకృష్ణ, విజిలెన్స్ ఎమ్మార్వో విజయ్ కుమార్ తూనికలు కొలతల విభాగం అధికారి, వీఆర్వో మురళీకృష్ణ రైస్ మిల్లు యాజమాన్యం పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,జనవరి 6:** ఏజెన్సీలోని ఎస్సీ ఎస్టీ ఉపాధి హామీ పథకం ఉద్యోగుల 2025 నూతన సంవత్సర డైరీ ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాల్లో ఉపాధి హామీ పథకం పనులు మంజూరైనవి ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయించి ఆయా గ్రామాలకు ఉపయోగములోనికి తీసుకురావాలని ఆయన అన్నారు, ఏడు మండలాల్లోని గ్రామాలలో ఉపాది హామీ పథకం జాబ్ కార్డు లేనివారికి దరఖాస్తు చేసుకున్న వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆయన అన్నారు.రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలోని మంజూరైన ఉపాధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు ఉన్నవారికి ఉపాధి పనులు కల్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీడి జి. శ్రీనివాసరావు,పిఎఓ యల్. రాంబాబు, ఉపాధి హామీ పథకం ఎపిఓలు సురేష్ కుమార్, సత్యనారాయణ, సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# మినీ గోకులం షెడ్డు ప్రారంభించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల





**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, జనవరి 6 :** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టి మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. కిర్లంపూడి మండలం వీరవరంలో మినీ గోకులం షెడ్డును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. మినీ గోకులం షెడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చేసి ఉపాధి హామీ పథకం కింద రాయితీ ఇస్తుందన్నారు. గ్రామాల్లో పశు పోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న చిన్న, సన్నకారు రైతులు అర్హులని సంబంధిత దరఖాస్తులు రైతు సేవాకేంద్రం, మండల వ్యవసాయ కార్యాలయం, పశువైద్యశాలలో అందుబాటులో ఉంటాయన్నారు. దరఖాస్తుతో పాటు జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, షెడ్లనిర్మాణం చేపట్టే భూమి రిజిస్ట్రేషన్ ధృవపత్రం, బ్యాంకు పాసు పుస్తకం ఉండాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎక్కువ గోకులం షెడ్లు తెచ్చే విధంగా చర్యలు చేపట్టారని నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఎంపీడీవో హరికృష్ణ, వీరంరెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, అడప భరత్ బాబు, నీలం శ్రీను, తూము కుమార్, అనుకూల శ్రీకాంత్, బోదిరెడ్ల సుబ్బారావు, గోడె బాల, జ్యోతుల రాంబాబు, బొజ్జపు శ్రీను, గొల్లపల్లి సూరిబాబు, సర్పంచ్ బొజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

### జనసేన ఇంచార్జ్
## తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** జగ్గంపేట టీవీ 5 రిపోర్టర్ వడ్డి సుధాకర్ తండ్రి అరుణ్ కుమార్ ఇటీవలే మరణించారు. సోమవారం జగ్గంపేటలోని సుధాకర్ ఇంటి దగ్గర అరుణ్ కుమార్ ఆదరణ కూడిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన ఇన్ తుమ్మలపల్లి రమేష్ హాజరై అరుణ్ కుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్, కాయల మణికంత ఉన్నారు.

## నిలిపివేసిన బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు పునరుద్ధరించాలి



**కూనవరం,పెన్ పవర్,జనవరి 6.** అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరుకు విలీన మండలాలను కలుపుతూ వేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును నిలిపివేయడంతో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తలగాని నాగరాజు అధ్యక్షా జరిగిన సమావేశంలో జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్ సర్వీసును పునరుద్ధరించాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు జిల్లా కేంద్రానికి విలీన మండలాలకు పాడేరు నుండి భద్రాచలం వయా చింతూరు,కూనవరం మీదుగా నడుపుతున్న బస్సును నిలిపి వేశారన్నారు. విలీన మండలాల ప్రజలకు సుదూర ప్రాంతంలో ఉన్న జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఆర్థిక భారంగా మారిందని,జిల్లా కేంద్రానికి వెళ్లి రావాలంటే నిరుద్యోగ యువతీ, యువకులు,ప్రభుత్వ అధికారులు,ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. రాష్ట్ర కేంద్రాలతో ముడిపడి ఉన్న విజయవాడ నుండి కుంట సర్వీస్ ను కూడా ఆపి వేయడం జరిగిందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు గుంటూరు నుండి రేఖపల్లి, సికింద్రాబాద్ నుండి కూనవరం నడిపేవారని అన్నారు. ప్రయాణికులకు జిల్లాకు,రాష్ట్ర రాజధాని విజయవాడకు ప్రయాణ సౌకర్యం లభించేదని, అటువంటిది విలీన మండలాలపై ప్రభుత్వాలు వివక్షత చూపుతున్నాయన్నారు. ఒకపక్క పోలవరం ప్రాజెక్టు పేరుతో ముంచుతూ మరోపక్క కనీస సౌకర్యాలు లేకుండా ఈ ముంపు మండల ప్రజలను పొమ్మనలేక పొగ పెట్టినట్టుగా ఉందని ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేసారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పాడేరు జిల్లా కేంద్రానికి మరియు విజయవాడకు, హైదరాబాదుకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,మండల కమిటీ సభ్యులు మడకం నాగమణి,తాలూరి శ్రీనివాసరావు,మాడెం బాబు,తెల్లం తమ్మయ్య పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీగా నాగేశ్వరరావు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర అడిషనల్ సెక్రటరీగా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన సైతన నాగేశ్వరరావు నియమితులయ్యారు. ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షులు మదిరె రంగసాయి రెడ్డి ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించారు. ఈసందర్భంగా 2025–2027 రెండు సంవత్సరాల కాలానికి నూతన కమిటీ సభ్యుల నియామకం జరిగింది. దీనిలో భాగంగా సైతన నాగేశ్వరరావును అడిషనల్ సెక్రటరీగా నియమించారు. ఈయన గత సంవత్సరం ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ విభాగంలో కాకినాడ జిల్లా అధ్యక్షులుగా పని చేసారు. అనంతరం మదిరె రంగసాయిరెడ్డి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రజా సంకల్ప వేదిక నూతన కమిటీలు ప్రజా సేవే లక్ష్యంగా ఆయా ప్రాంతాలలో పనిచేస్తాయని ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షులు మదిరె రంగసాయి రెడ్డి తెలిపారు.

# కాన్వెంట్లకు ధీటుగా అంగన్వాడీలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6**: జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.పూర్ణిమ 3 నుండి 6 సంవత్సరముల పిల్లల తల్లులకు ఈసీసీఈ డే ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. సంఖ్యా జ్ఞానం మరియు సృజనాత్మక అంశాల కార్యక్రమం పిల్లలు చేత ప్రదర్శించారు. అంకెలతో కూడిన అభినయ గేయాలు, ఆటలు ఆడించారు. మార్కెట్ కు వెళ్లి కూరగాయలు కొంటున్నట్టు, అమ్ముతున్నట్టుగా రోల్ ప్లే చేయించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఏమేమి నేర్పుతున్నారో తల్లులకు తెలియజేశారు. కాన్వెంట్ కు ధీటుగా అంగన్వాడీలు నిర్వహిస్తున్నామని పిల్లలను కేంద్రాలకు పంపించాలన్నారు. మర్రిపాక అంగన్వాడీ కేంద్రంలో పోషణ వాటికలో (న్యూట్రీ గార్డెన్) లో పండించిన ఆకు కూరలు గర్భవతులు, బాలింతలకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.అమ్మాజీ , అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్లి కానుకలు అందజేత



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6 :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నూతనంగా పెళ్లయిన మూడు గంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్లి కానుక చెక్కులు అందజేశారు. కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన తూము లావణ్య జ్యోతుల శివ దంపతులకు, గోనేడ గ్రామానికీ చెందిన పార్వతి నిమ్మల శివ దంపతులకు, కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో జగపతినగరం గ్రామానికి చెందిన దేవి, మలిరెడ్డి వీరభద్రరావు దంపతులకు 20 వేల రూపాయలు చొప్పున మూడు జంటలకు 60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకొనే పేదింటి వధువు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దీనికోసం 9 రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రవి, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, వీరంరెడ్డి కాశి బాబు, చదరం చంటిబాబు, నీలం శ్రీను, తూము కుమార్, గుడాల రాంబాబు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో మండల సర్వసభ్య సమావేశం





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. 2024–25 సవరణ బడ్జెట్, 2025–26 అంచనా బడ్జెట్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు తమ గ్రామాల్లో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో జిమ్ ప్రారంభించిన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, జనవరి 6:** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో పెద్దాపురం వెళ్లే రోడ్డులో చీకట్ల శివ, రేవూరి సురేంద్ర, గోల్ల సునీల్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఫిటినెస్ జిమ్ ను సోమవారం జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ తమ గ్రామం చుట్టుపక్కలైన ఐదు గ్రామాల యువత ఫిట్నెస్ కోసం జిమ్ కి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఈ నూతన జిమ్ ఏర్పాటు తో యువత సొంత ఊరి లో జిమ్ కి వెళ్ళచ్చన్నారు. యువత ఇప్పటి నుండి ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, తామరాడ, గోనేడ, పాలెం, సోమరాయణంపేట యువత పాల్గొన్నారు.

## మామిడి,జీడిమామిడి రైతులకు ఎరువులు పంపిణీ..





**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి6:** మండలంలో ఇందుకూరుపేట స్థానిక వెలుగు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మరిశేట్ల వెంకటేశ్వరరావు,(బుజ్జిబాబు) ఎంపీడీవో రత్నకుమారి,ఎంపీటీసీ జగదీష్,ఏపీవో లక్ష్మీనారాయణ,ఆధ్వర్యంలో జీడి మామిడి రైతులకు జీడి మామిడి రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఏపీవో మాట్లాడుతూ.. మండలంలో సుమారు 295 మంది రైతులకు మూడు రకాల ఎరువులు,నైట్రోజన్ ఎరువు,ఎఫ్ ఫోర్ ఎరువు,వేప నూనె,వంటి ఎరువులు లబ్ధిదారులకు అందించారు. ఈ ఎరువులను రైతులు ఏ విధంగా వాడాలి అనే విషయంపై సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్క రైతు పంటలు నష్టపోకుండా ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి నాణ్యమైన ఎరువులు రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు,కర్రి మహేష్ నాయుడు,ఐటీడీఏ ఎంపీఈవో శోభనబాబు,సబ్ అసిస్టెంట్ అప్పలస్వామి,ఎన్.ఆర్.జి.ఎస్ సిబ్బంది,గ్రామస్తులు,రైతులు,పాల్గొన్నారు.

## ఎస్.యానం బీచ్ లో సంక్రాంతి సంబరాలు

- జబర్దస్త్ టీమ్ తో సందడి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం రూరల్,పెన్ పవర్,జనవరి,6:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్.యానం బీచ్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు స్వగృహం వద్ద ఆదివారం రాత్రి జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడారు. జనవరి 13, 14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి సంబరాలకు జబర్దస్తీ టీం సభ్యులు హాజరై సందడి చేస్తారన్నారు. ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. పాత్రికేయుల సమావేశంలో ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నాయకులు పెచ్చెట్టి చంద్రమౌళి, దెందుకూరి సత్తిబాబు రాజు, మల్లుల పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చక్ర వడ్డీలకు హడలెత్తిపోతున్న గిరిజన నిర్వాసితులు.

న్యాయం చేయాలంటూ సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన నిర్వాసితులు.



**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి6:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు లో ముంపుకు గురి అయిన దేవిపట్నం మండలం లో 44 గ్రామాల నిర్వసితులలో కొంత మంది జీవనాధార నిమిత్తం మైధాన ప్రాంతాల నుండి వచ్చే రెడ్డి గార్ల వద్ద అప్పు గా కొంత డబ్బు తీసుకున్నామని,మాకు నష్ట పరిహారం వచ్చిన వెంటనే చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నామని పత్రిక ముఖం గా తెలియజేసారు. శిరసం గోవింద్ అను ఆసామి అవసర నిమిత్తం లక్ష డబ్బై వేల రూపాయలు రామకృష్ణ రెడ్డి (రాజమండ్రి) వద్ద తీసుకోగా దానికి గాను చక్ర వడ్డీల పేరు తో తన వద్ద నుండి ఐదు లక్ష రూపాయలు నా బ్యాంక్ ఖాతా నుంచి అబద్ధపు మాటలు చెప్పి డబ్బును రామకృష్ణ రెడ్డి ఖాతాకు ట్రాన్స్ఫర్ చేయించుకున్నారని నిర్వాసిత గిరిజనుడు కన్నీటి పర్యంతమయ్యాడు. నన్ను బెదిరించి బ్యాంక్ కు తీసుకుని వెళ్లి సంతకం పెట్టించి నా ఖాతా నుంచి డబ్బును వారి ఖాతాకు ట్రాన్స్ఫర్ చేసుకున్నారని అదేంటి అని అడగగా నాదగ్గర రెండు లక్షల రూపాయలు వున్నాయి నాకు బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు కావాలి అని 5లక్షల రూపాయలను రాస్తున్న అని చెప్పి రెండు లక్షలు ఇవ్వకుండా వెళ్ళిపోయారన్నారు. తీసుకున్న 1,70,000/–రూపాయలు కు లెక్కలు కట్టి చూసుకుందాం అని ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నారన్నారు. కావునా అధికారులు ఈ విషయం పై నాకు న్యాయం చేయవలసిందిగా శిరసం గోవింద్ తెలియజేసారు. రామకృష్ణ రెడ్డి ద్వారా దేవీపట్నం మండలం లో ఉన్న గిరిజన నిర్వాసితులు. చాలా మంది అన్యాయం అయ్యారని జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకట్రాయుడు వద్దకు వెళ్లి తమ గోడును వెళ్ళబొచ్చుకున్నారు. అధిక వడ్డీల రూపం లో గిరిజనుల నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్న వాళ్లపై అధికారుల దృష్టి కి తీసుకుని వెళ్లి తగిన న్యాయం చేస్తానని చెప్పి వెంటనే ఐటీడీఏ గ్రీవెన్స్ వద్దకు తీసుకుని వెళ్ళి సబ్ కలెక్టర్ కల్ప శ్రీ కి విషయాన్ని తెలియజేసారు. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అధిక వడ్డీల రూపం గిరిజనుల వద్ద నుండి వసూళ్లు చేస్తున్న వారి పై తప్పకుండా చర్యలు చేపడతామన్నారు.

## భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలి

- ఆటో డ్రైవర్లకు అధికారుల సూచన



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 6 :** అన్నవరం దేవస్థానం కొండపైకి ప్రయాణించే ఆటోలకు సంబంధించి డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలని దేవస్థానం కార్యనిర్వాహక ఇంజనీర్ రామకృష్ణ సూచించారు. అన్నవరంలోని ఆటో డ్రైవర్లకు ఓనర్లకు పలు విషయాలపై సలహాలు సూచనలకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుమార్ రాజా అన్నవరం ఎస్ఐ శ్రీహరి బాబు దేవస్థానం సెక్యూరిటీ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు వంద ఆటోలకు పైగా సంబంధించిన డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్ తిలక ధారణ ధరించడంతోపాటు ఆటోకు ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలన్నారు. ఆటో కి సంబంధించిన అన్ని రికార్డులను డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర ఉంచుకోవడంతో పాటు కాకి చొక్కా తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటోలో ముగ్గురు కంటే ఎక్కువ ప్రయాణికులను ఎక్కించరాదని ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఆటోలను కొండపైకి అనుమతించబడునని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని ఈ ఈ రామకృష్ణ తెలిపారు.

## రామకృష్ణ మిషన్ వారిచే ఉచిత వైద్య శిబిరం





**సీతానగరం పెన్ పవర్, జనవరి:6**రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమహేంద్రవరం వారి
ఆధ్వర్యంలో సోమవారంనాడు సీతానగరం మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు, రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామీ పరిజ్ఞేయనందమహారాజ్
ఈ వైద్య శిబిరం లో డా. శ్రీనివాస్ రాయుడు. డా. సత్యం రమేష్ బాబు సుమారు 220మందికి రోగులకు వైద్యసేవలు అందించారు ,వీరిలో 41మందికి రక్త నీరుడు పరీక్షలు, ఇద్దరికి థైరాయిడ్ పరీక్షలు చెసినారు .
పరమహంస యోగానంద నేత్రలయ వేమగిరి వారిచే సుమారు మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 06మందిని శుక్లాం ఆపరేషన్ నిమిత్తం వేమగిరి ఆసుపత్రి కి తీసుకుని వెళ్ళినారు.నలుగురికి కళ్లజోళ్లు ఇవ్వనున్నారు.ఈ శిబిరంలో పరమహంస యోగానంద నేత్ర లయ ప్రోగ్రాం మేనేజర్ నక్కా చంటిబాబు సిబ్బంది పాల్గొన్నారు.కస్తూరిబా గాంధీ ఆశ్రమంలో రోగులకు సహాయకులుకు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో
ఆశ్రమప్రతినిధి కుమారి జి. సుశీల రామకృష్ణ మిషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ యన్నమని వెంకట నారాయణ పాల్గొన్నారు.

## ఎరువుల వ్యాపారుల యూనియన్ మండల అధ్యక్షులుగా బత్తుల సత్తిబాబు



**గోకవరం, పెన్ పవర్, జనవరి 06 :** ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు వ్యాపారుల యూనియన్ మండల అధ్యక్షులుగా బత్తుల సత్తిబాబు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ కార్యదర్శిగా లింగంపల్లి సుబ్బారావుని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ సంఘ సభ్యులందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## భార్యను కత్తితో పొడిచిన భర్త

**గోకవరం,పెన్ పవర్, జనవరి 06 :** స్థానిక ఆంజనేయస్వామి గుడి వీధిలో నివాసముంటున్న భార్యాభర్తలు మహిపాల్ వెంకటేష్ భవాని దంపతుల మధ్య సోమవారం ఉదయం వాగ్వాదం చోటుచేసుకుంది.తీవ్ర ఆగ్రహంతో భర్త వెంకటేష్ చంపేస్తానంటూ వంటగదిలోని చాకుతో భార్యను 23 సార్లు కత్తితో పొడిచి పరారయ్యాడు.తీవ్రంగా గాయపడిన భవానీని బంధువులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.ఎస్సై వీఎస్వీ పవన్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అవినీతి పితామహులు జగన్,జగ్గిరెడ్డి





- మీ ప్రభుత్వం ఇసుక లో వేల కోట్లు దోసుకుంటే... కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుంది.
- జగన్,జగ్గిరెడ్డి అవినీతిని భరించలేకే కూటమికి,నాకు భారీ విజయాన్ని ఇచ్చారు : ఎమ్మెల్యేబండారు సత్యానందరావు

**రావులపాలెం పెన్ పవర్ జనవరి 6 :**అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు.రావులపాలెం తెలుగు దేశం క్యాంపు కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పితామహులు రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి,కొత్తపేటలో చిర్ల జగ్గిరెడ్డి అని విమర్శించారు.ప్రజలకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుంటే అవినీతి పితామహుడు జగ్గిరెడ్డి ఇసుకలో అవినీతి జరిగిందనడం సిగ్గుచేటన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో నదులలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడించడమే కాకుండా అనుమతులకు విరుద్ధంగా నదులలో చెరువులను తలపించేలా ఇసుక తవ్వకాలు చేసి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు.ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వచ్చిందని అందులో లోటుపాట్లు ఉంటే విమర్శనాత్మకంగా స్పందిస్తే సరిచేసుకుంటామని అదుపుతప్పి మాట్లాడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు.గత ప్రభుత్వం హయాంలో జొన్నాడలో అవినీతి ఇసుక కొండల్లా ఇసుక గుట్టలు ఉంటే చంద్రబాబు నాయుడు సెల్ఫీ తీసుకున్నారని గుర్తుచేశారు.ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న ర్యాంపుల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా కలుసుకుంటామని పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదని సత్యానందరావు చమత్కరించారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను ఆదాయ వనరుగా మార్చి కోట్లు కొల్లగొట్టారని,నేడు ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు.నియోజకవర్గంలో కూటమి పార్టీలు కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధికి, ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వెళ్తుంటే మా అన్నదమ్ములను చూసి పచ్చకామెర్ల వారికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే చందాన జగ్గిరెడ్డి అవినీతి కళ్లకు అవినీతిలా కనిపిస్తుందని బండారు అన్నారు.రాష్ట్రంలో జగన్,కొత్తపేటలో జగ్గిరెడ్డి అవినీతి భరించలేక ప్రజలు రాష్ట్రంలో కూటమి పార్టీలకు,నియోజకవర్గంలో తనకు భారీ మెజారిటీ విజయాన్ని అందించారని సత్యానందరావు తెలిపారు.ఇకనైనా తప్పుడు ఆరోపణలు,ప్రచారాలు మాని చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని సత్యానందరావు జగ్గి రెడ్డి కి సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి-కమిషనర్ భావన




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 6 :**డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి
కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 25 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 40 సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్

చెరో 5 లక్షలు సాయం అందించిన ఎంపీ



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 6 :** శనివారం నాడు రాజమండ్రిలో జరిగిన గేమ్ ఛేంజర్ ఈవెంట్ కు హాజరయి తిరిగి బైక్ పై కాకినాడ కు వస్తుండగా వడిశలేరు ఏడీబీ రోడ్ లో లారీ ఢీ కొట్టడం కాకినాడ గైగోలపాడు, రాజేశ్వరినగర్ కు చెందిన అరవపల్లి మణికంఠ , అశోక్ నగర్ కు చెందిన తోకాడ చరణ్ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన ఆదేశాల మేరకు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ మృతి చెందిన యువకుల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల కుటుంబాలకు చెరో 5 లక్ష రూపాయలు సాయం అందజేయడం జరిగింది.ఇరువురి కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# పుట్టింటికి మరిడమ్మ గరగలు



**పెద్దాపురం,పెన్ పవర్, జనవరి 6 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి తొలి గరగలను సాంప్రదాయం ప్రకారం అమ్మవారి పుట్టిల్లు అయిన సామర్లకోటకు సోమవారం తీసుకువెళ్లారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వేదపండితులు నిర్ణయించిన ముహూర్తంమేరకు గరగలను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గరగలను తీసుకువెళ్లారు. అక్కడ పానుపు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మళ్లీ ఆ గరగలను ఆలయానికి తిరిగి తీసుకురానున్నట్లు మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 6 :** పెద్దాపురం పట్టణ పరిధిలోని మేదరి వీధిలో గల రామాలయంలో సోమవారం శ్రీరామనామ సహిత హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు, భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షులు మల్లికార్జున స్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ హనుమంతుడు భక్తి, ధైర్యం, నిస్వార్థ సేవకు ప్రతీకని, అందుకే శ్రీరామచంద్రుడి పరమ భక్తుడు భగవంతుడు అయ్యాడన్నారు. సప్త చిరంజీవులలో హనుమంతుడు కూడా ఒకరని,
శ్రీరామ నామం జపించిన ప్రతీ చోట హనుమంతుడు కొలువై ఉంటాడన్నారు. హనుమంతుని ప్రసన్నం చేసుకునేందుకు హనుమాన్ చాలీసా పఠించడం ఉత్తమమైన మార్గమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రచార సేవా సమితి కార్యదర్శి సత్యకుమార్, ఎం. వెంకటలక్ష్మి, అంబిక, గొర్రెల చిన్నారావు, ఇల్లబోయిన సాంబశివరావు, ఎ. రవి, నిడసనమెట్ల నాగవల్లి, వి. శాంతి, పి.సుజాత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్నికి అభినందనలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జనవరి 6 :**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్గా సోమవారం నియమించబడ్డ ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కి అభినందన లు అని పోలవరం నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు పద్దం వెంకటకృష్ణ తెలిపారు. జిల్లాలో టిడిపి బలోపేతానికి ఆయన చేసిన కృషి వలన టిడిపి అధిష్టానం ఈ పదవి ఇవ్వడం గర్వకారణం అని అన్నారు. జిల్లాలో ఆయన ప్రోత్సాహంతో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయడం జరిగిందని అన్నారు. టిడిపిలో కష్టపడ్డ వారికి ప్రతిఫలం ఉంటుందని అన్నారు. పోలవరం నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి ఆయన ఆధ్వర్యంలో కృషి చేయనున్నట్లు తెలిపారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు పరిష్కరించాలి

పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి




**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 6 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పరిష్కరించాలని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కార మార్గాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వ హిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి గడువు లోపు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అర్జీలు ఒకే అంశంపై పదేపదే పునరావృతం కాకుండా కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి.మాధవరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు నేనున్నానంటూ భరోసా

- మానవత్వం చాటిన టూటౌన్ సిఐ అప్పలనాయుడు

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 6 :**పోలీస్ అంటే ఎంతో కఠినంగా ఉంటారనుకుంటారు కానీ మాకు కూడా మనసుంది మానవతా దృక్పథంతో మేము ఆలోచిస్తామని నిరూపించారు కాకినాడ టూ టౌన్ సీఐ ఎం అప్పలనాయుడు. ఈ నేపథ్యంలో కాకినాడ రామకృష్ణారావు పేటలో నివాసముంటున్న మీనా కుమారి అనే మహిళ ఇటీవల హత్య గావించబడడంతో అనాధలుగా మిగిలిన ఆమె ఇద్దరి పిల్లలను చేరదీసి నేను ఉన్నానంటూ భరోసా కల్పించారు.తమ పిల్లల వయసు కలిగిన ఈ పిల్లలను తమ పిల్లల రూపంలో కనిపిస్తున్నారని తన వంతు బాధ్యతగా వారికి కావలసిన భోజనం, వస్తువులను అలాగే సంక్రాంతికి కొత్త దుస్తులు కొని అందిస్తున్నామని సీఐ అప్పలనాయుడు తెలిపారు. అనాధలైన ఈ పిల్లలను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ షన్మోహన్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. పిల్లల బాధ్యతను జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఈ పిల్లలను గవర్నమెంట్ హాస్టల్ లో గాని, లేదా ఎవరైనా దత్తత తీసుకునెందుకు ఆసక్తి



చూపితే వారికి ఈ పిల్లలను అప్పగించే విధంగా చర్యలు చేపడతామని సీఐ అప్పలనాయుడు పేర్కొన్నారు.

## రొయ్యల చెరువులో పడి వ్యక్తి మృతి



**కరప, పెన్ పవర్, జనవరి 06:** రొయ్యల చెరువులో మేతజల్లుతూ ఫైబర్ బోట్ నుంచి చెరువులో పడటంతో ఒక వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన కరప మండలం సిరిపురంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలమేరకు.జి. భావారం గ్రామానికి చెందిన అయితా అప్పలప్రభాకర్ ఆనంద్ బాబు (59) సిరిపురంగ్రామంలోని రొయ్యల చెరువులవద్ద పనిచేస్తున్నాడు. ఆనందబాబు సోమవారం పనికివెళ్లి, చెరువులలో ఫైబర్ బోట్ లో కూర్చుని రొయ్యలకు మేతజల్లుతుండగా ప్రమాదవశాత్తూ ఫైబర్ బోట్ తిరగబడటంతో చెరువులో పడిపోయి, మునిగిపోయాడు. పక్కచెరువులో మేతవేస్తున్న సహచరమిత్రులు బోడపాటి దుర్గాప్రసాద్, ఊబా బుల్లిరాజులు వెంటనే చెరువులోకి దిగి బయటకు తీసేసరికి ఆనంద్బాబు మృతిచెంది ఉన్నాడు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి కువైట్లో పనిచేస్తోంది. ఇద్దరుకుమారులో ఒకరు సాగర్ పోస్ట్ మ్యాన్ పనిచేస్తుండగా, మరొకరు హేమంత్ రామచంద్రపురంలో చిన్నహోటలు పెట్టుకుని జీవనోపాధి కల్పించుకున్నాడు. మృతుని కుమారుడు సాగర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కరప ఎస్ఐ టి.సునీత సిబ్బందితో కల్పి ఘటనాస్థలానికి చేరుకుని, ప్రమాద విషయాలు అక్కడిసిబ్బందిని అడిగితెలుసుకున్నారు.కేసునమోదుచేసి, మృతదేహాన్ని పోస్టుమార్టమాకోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు ఎస్ఐ సునీత కేసు దర్యాప్తుచేస్తున్నారు.

## మానవ మనుగడ కు ప్రాణం వృక్షాలు.

అర్తమురు లో నవగ్రహ నక్షత్ర వనా రామం వార్షికోత్సవం.



**మండపేట.పెన్ పవర్. జనవరి 6 :**వృక్షాలు లేనిదే మానవ మనుగడ లేదని అటువంటి చెట్లను భక్తితో పూజించాలని ఎస్ బి ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్తి బులి స్వామి రెడ్డి పేర్కొన్నారు. వృక్షాల ద్వారా సుఖమంతమైన జీవితాన్ని పొందాలని సనాతన ధర్మం బోధిస్తుందన్నారు. దీన్ని పురస్కరించుకుని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి 9 ఏళ్ల క్రితం తమ తల్లిదండ్రులు దివంగత సత్తి లక్ష్మణ రెడ్డి,సత్యవతి దంపతుల పేరున అర్తమూరు గ్రామంలో శ్రీ సత్య లక్ష్మణ నవగ్రహ నక్షత్ర వనారామాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆయుర్వేద ఔషధ గుణాలు గల మొత్తం 56 మొక్కలను దేశ విదేశాల నుండి తెప్పించి నాటామని పేర్కొన్నారు. ఆ వనారామానికి సోమవారం 9వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి మనిషి జన్మత కొన్ని నక్షత్ర దోషాలు ఉంటాయన్నారు. వారి పరిహారార్థం మొక్కలను దైవానికి ప్రతికలుగా పూజించమని అలాగే మహిళల దోష నివారణార్థం కూడా మొక్కలను పూజించాలని శాస్త్రాలు చెబుతున్నాయని రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న
అనపర్తి హైందవ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రెడ్డి సురేష్ శర్మ మాట్లాడుతూ
ప్రజాసేవ కోసం దైవ ప్రతికగా ప్రత్యేకం గా మొక్కలు నాటిన బుల్లి స్వామి రెడ్డి ధన్యులని ప్రశంసించారు. ఆయన అర్చకత్వంలో తొలుత బృందావనంలో రాధాకృష్ణులకు తులసి మాతలకు పూజలు నిర్వహించారు. అనంతరం మహిళల దోష నివారణ నవగ్రహ వనరామంలో పూజలు నిర్వహించారు. ఏ వ్యక్తి నక్షత్రానికి సంబంధించిన ఆ నక్షత్రానికి సంబంధించిన మొక్క వద్ద ఒకేసారి సామూహికంగా పూజలు నిర్వహించారు. అనంతరం హొమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. సత్తి బుల్లి స్వామి రెడ్డి శ్రీదేవి దంపతులు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి కృష్ణవేణి దంపతులు, సత్తి సత్యనారాయణ రెడ్డి లక్ష్మీనారాయణ దంపతులు, పులగం సూర్యనారాయణ, రెడ్డి విజయలక్ష్మి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, లక్ష్మి సత్తి రామకృష్ణారెడ్డి, కృష్ణవేణి దంపతులు సత్య సత్యనారాయణరెడ్డి, వెలగల శివారెడ్డి, తాడి సుబ్బిరెడ్డి, సతీష్, తాడి శ్రీనివాస్ రెడ్డి, బులి సూర్య శ్రీనివాసరెడ్డి, తాడి అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ విషయంలో కొత్తపేట ఎస్సై వినూత్నప్రసారం





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి06:**కొత్తపేట మండలం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. సురేంద్ర తనదైన శైలిలో హెల్మెట్ల విషయంలో వినూత్న ప్రసారం చేపట్టారు. వాహనదారుల భద్రత విషయంలో ఎవరు ప్రాణాలకు కూడా ముప్పు రాకుండా ఉండాలని తన ఆశయంగా పనిచేస్తున్నారు. రోడ్డు భద్రత విషయంలో వాహనదారులు ఏ విధంగా నడుచుకోవాలి అనే విషయాన్ని ప్రసారం చేశారు . ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న రిలయన్స్ మార్ట్, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్ ,ఎండిఓ ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్ మొదలైన ప్రభుత్వ కార్యాలయాలలోని ఉద్యోగస్తులకు గవర్నమెంట్ సెక్టర్, నాన్ గవర్నమెంట్ సెక్టర్ ఆఫీసులోని ఉద్యోగస్తులకు హెల్మెట్ ధరించాలని విధిగా బోధిస్తూ ఆయా సంస్థల అధికారులకు తమ క్రింది స్థాయి సిబ్బంది విధిగా హెల్మెట్ ధరించాలని ఆదేశాలు జారీ చేయాలనీ ఆ సంస్థ అధికారులకు నోటీసులు జారీ చేసినారు.

## రైతులు మందుల వాడకాన్ని తగ్గించాలి-ఏవో రాజారావు



**గోపాలపురం పెన్ పవర్ జనవరి 6 :**రైతులు యూరియాను అధిక మోతాదులో వాడడం వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు అన్నారు. సోమవారం మండలంలో గత రెండు రోజుల్లో 290 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. మండలంలోఆరు సొసైటీలు, మన గ్రోమోర్ సెంటర్ - దొండ పూడి గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉంటుందని రైతులు ఎవరు యూరియా స్టాక్ ఉందన్నారు. రైతులు అవసరానికి మాత్రమే యూరియాని వినియోగించాలని, కాంప్లెక్స్ ఎరువులు ధరలు పెరగడం వల్ల చాలామంది రైతులు వాటిని కొనుగోలు తగ్గించి దానికి బదులుగా యూరియాను అధిక మోతాదులో వాడుతున్నారని పంటకు కావలసిన సమగ్ర పోషకాలు సక్రమంగా అందకపోవడంతో పాటు దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. యూరియాను పరిమితికి మించి వాడినట్లయితే మొక్క ఏపుగా పెరగడంతో పాటు పచ్చదనం ఎక్కువయ్యి పురుగులు , తెగుళ్ళకు ఆకర్షించబడి వాటిని నివారించడానికి రైతులకు ఖర్చు ఎక్కువ అవుతుందన్నారు. రైతులు కోటాఎరువులను అప్పుడే కొనుగోలు చేసుకోవాలని భయపడి ముందుగానే కొనుగోలు చేసి, నిల్వ ఉంచుకోవాల్సిన అవసరం లేదని రసాయన, సేంద్రియ ఎరువులను సమపాళ్లలో వినియోగించాలని సూచించారు.

# టౌన్ సిఐ గా సురేష్ ...



**మండపేట.పెన్ పవర్.జనవరి 6:**మండపేట టౌన్ సి ఐ గా దారంసురేష్ సోమవారం భాద్యతలు చేపట్టారు. ఎన్నికల ల్లో ఇక్కడ సి ఐ గా అఖిల్ జమ విధులు నిర్వహించారు. ఎన్నికల అనంతరం ఆయన వీ అర్ లో వెళ్ళారు. అప్పటి నుండి ఇక్కడ సీఐ నియమించలేదు. రూరల్ సీఐ పీతల దొర రాజు ఇన్ ఛార్జ్ భాద్యతలు నిర్వహించారు. ఇపుడు సిఐ సురేష్ ఛార్జ్ తీసుకున్నారు. ఈయన
గతంలో విజయవాడలో విధులు నిర్వహించారు. ఎన్నికల సమయంలో సామర్లకోట లో పనిచేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తానని ఆయన చెప్పారు.ట్రాఫిక్ పై దృష్టి పెడతామని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## బిజెపి మండల కమిటీ అధ్యక్షురాలుగా నీలాలమ్మ



**గంగవరం, పెన్ పవర్, జనవరి 6:**
గంగవరం మండల బిజెపి నూతన అధ్యక్షురాలుగా పుట్టపల్లి చిన్న నీలాలమ్మ ను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగిందని పార్టీ జిల్లా ఎన్నికల అధికారి పుట్ట గంగయ్య తెలిపారు.
కేంద్రం ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం వలన గంగవరం మండలం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. గంగవరం మండల బిజెపి బూతు అధ్యక్షులు సీనియర్ నాయకులు సహకారంతో పుట్టపల్లి చిన్న నీలాలమ్మ కు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.
ఈ ఎన్నికకు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, అసెంబ్లీ కన్వీనర్ ఇక బుల్లి కొండల దొర, పార్లమెంట్ కన్వీనర్ బీ వీ భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్ల బొజ్జి రెడ్డి, జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర దొర, మేడిశెట్టి సూర్యచంద్ర, రమేష్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి



**పెద్దాపురం: ,పెన్ పవర్, జనవరి 6** జర్నలిస్టుల సంక్షేమానికి అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అన్నారు. పెద్దాపురం ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) నూతన సంవత్సరం 2025 క్యాలెండరును సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాకుర్తి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరమణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పత్రికా స్వేచ్ఛను కాపాడల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధులని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. అర్హత గల జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాల మంజూరుకు చర్యలు చేపడతామన్నారు. పెద్దాపురం డివిజన్ పరిధిలోని జర్నలిస్టులకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాకుర్తి రాంబాబు, ఎన్.పి.ఎస్.వినాయక్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రతీ ఒక్కరి సహకారంతో భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు క్లబ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి.మాధవరావు, డీటీ ఎం.వి.వి. భానుకుమార్, ఐసిడిఎస్ సీడీపీవో ఉష, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు చవ్వాకుల ఈశ్వరరావు, కోశాధికారి రాయవరపు వీరబాబు, కార్యవర్గ సభ్యులు ఎన్. శ్రీరామ్, పచ్చిపాల ప్రసాదరావు, పాశిల ప్రసాద్, బొదిరెడ్డి బుజ్జిబాబు, హౌసింగ్ ఏఈ రవిశంకర్, ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణం లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.


## రీ-సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం




**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 6:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెట్టమెదటిసారిగా చేపడుతున్న భూ సర్వేపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయెగ పడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, దస్తావేజులను అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాకపోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన సర్వే పూర్తి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నండూరి ప్రసాదరావు, ఏ.వి.వి.లక్ష్మి, మండల సర్వేయర్ పి. సామోరు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడిది శ్రీనివాస్, అడపా గంగాధర్, కొంగర వెంకటరావు, గరగ విజయ్ కుమార్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే రికార్డులు అప్పగించాలని

# ఆర్డీవోకు ఫిర్యాదు




**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 6:** పెద్దాపురం మున్సిపాలిటీకి సంబంధించిన సర్వే రికార్డులను వెంటనే మున్సిపల్ సర్వే విభాగానికి అప్పగించాలని కోరుతూ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణం లక్ష్మణరావు ఆర్టీవోకు సోమవారం పీజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని ఇళు ళ్ళ, స్థలాలు, పొలాలు సర్వే చేయాలంటే మున్సిపల్ సర్వే అధికారులకు తలనొప్పిగా మారిందని, సుమారు 20 సంవత్సరాలుగా సర్వే రికార్డు అంతా తహసీల్దార్ కార్యాలయంలో ఉండిపోవడంతో ప్రజలకు సరైన సేవలు అందడం లేదన్నారు. పెద్దాపురం మండల రెవెన్యూ కార్యాలయం అధికారులు సర్వే రికార్డులు మున్సిపాలిటీకి అప్పగించకపోవడంతో పట్టణ ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు మున్సిపల్ కమీషనర్ ఎన్ని లేఖలు రాసినా కూడా తహసీల్దార్ కార్యాలయ అధికారులు సర్వే రికార్డులు మున్సిపాలిటీకి అప్పగించకపోవడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే మున్సిపల్ సర్వే రికార్డులను మున్సిపాలిటీకి వెంటనే అప్పగించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోలీసు కానిస్టేబులు ఉద్యోగాల నియామక ప్రక్రియ

● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 06 :** స్టైఫెండరీ మహిళా పోలీసు కానిస్టేబులు ఉద్యో గ నియామకాలకు ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్ధులకు పి.ఎం.టి. మరి యు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న ట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 6న
తెలిపారు.జనవరి 6న నిర్వహించిన 6వ రోజు పి.ఎం.టి. మరియ పి.ఈ.టి. పరీక్షలకు 550 మంది మహిళా అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 346 మహిళా అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు హాజ రయ్యారన్నారు.నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో,పి.ఎం. టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత స్వయంగా పర్యవేక్షిం చారు. మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి. మరి యు పి.ఈ.టి. పరీక్షలను నిర్వహణను పర్య వేక్షించేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీసు సి బ్బందిని నియమించామని జిల్లా ఎస్పీవకుల్ జిందల్ తెలిపారు.అభ్యర్ధులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్య ర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధా రించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికే ట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బ యోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అవ సరం అనుమతించామన్నారు. ఆధునిక సాం కేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్ మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, బరువులను నిర్ధారించి, అర్హత సాధించిన మహిళా అభ్యర్థు లకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ నియా మక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, యూనివర్స్, ఎం.వీరకుమార్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివా సరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురు పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.




## కుడో మిక్సిడ్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రపోటీలకు కరప విద్యార్థులు ఎంపిక

**కరప, పెన్ పవర్, జనవరి 06:** స్థానిక నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు కుడో మిక్సిడ్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. కాజులూరు మండలం హసన్ బాద జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆదివారం జరిగిన కుడో మిక్సిడ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో కరప విద్యార్థులు పాల్గొని, విజయం సాధించారన్నారు. ఈ కుడో పోటీలలో ప్రతిభచూపిన పి.వీరప్రవీణకుమార్, డి.ఈశ్వర్ దుర్గాప్రసాద్, జి.దుర్గాదిలీప్, పి.రవికిరణ్, ఎ. రోహిన్, ఎన్.యశ్వంత్ కృష్ణచైతన్య, టి.దుర్గాప్రసాద్, డి.డేవిడ్, వి. అభిరామ్లు రాష్ట్రపోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ దేవు దుర్గారావు, పీడీ కె.శ్రీనివాసరావు, స్టాఫ్సెక్రటరీ ఎం.రమేష్, టి.శ్రీనివాస్ తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆచూకీ తెలిసినవారు తెలుపగలరు

గంగవరం ఎస్సై వెంకటేష్



**గంగవరం ,పెన్ పవర్, జనవరి 6:** మండలంలోని కొత్తాడ కు చెందిన కారం సింగరయ్య కనిపించడం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని గంగవరం ఎస్సై బి వెంకటేష్ తెలిపారు ఆచూకీ తెలిసినవారు కుటుంబ సభ్యులకు గానీ ,గంగవరం పోలీస్ స్టేషన్ 9440900767 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ఇంటింటా కుటుంబ సర్వే వేగవంతం చేయండి.

● సచివాలయ ఉద్యోగుల ఆన్ లైన్ హాజరు తప్పనిసరి
● ఎంపీడీవో ఎస్ వి శ్రీనివాసరావు.





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 6: –** సచివాలయ ఉద్యోగస్తులతో మండల పరిషత్ సమావేశ మందిరంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయం ఉద్యోగులు విధిగా ఆన్ లైన్ హాజరు తప్పనిసరి నమోదు చేయాలని ఎంపీడీవో
ఎస్ వి శ్రీనివాసరావు అన్నారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కుటుంబ సర్వేలో నమోదు కావాలని, కుటుంబ సర్వేలో లేని వ్యక్తులకు ప్రభుత్వ పథకాలు పొందెందుకు ఇబ్బందులు తలెత్తుతాయని, ఉద్యోగస్తులు ఇంటింటికి వెళ్లి కుటుంబ సర్వే లో మ్యాప్ చేయాలన్నారు. రైతులు ఆధార్, ఫోన్ నెంబర్, భూమి పట్టా అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఆధార్, ఫోన్ నెంబర్, భూమి పట్టా, బ్యాంకు ఖాతా అనుసంధానం చేయటం వలన ప్రభుత్వం నుంచి బ్యాంకుల ద్వారా పొందే రుణాలు సులభతరంగా పొందవచ్చును అన్నారు. గ్రామాలలో మురుగు కాలువలు ఏర్పాటు, సిమెంటు రోడ్లు నిర్మాణానికి ఈసర్వేదోహదపడుతుంది వారానికి మంగళవారం, శుక్రవారం పాఠశాలలు, కళాశాలలతో పాటు జనసంచారం ఉండే ప్రదేశాలతో పాటు మురుగు కాలువలు చెంతన శానిటేషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,స్కూల్ శానిటేషన్ మరుగుదొడ్లు పరిశీలించాలన్నారు. అన్నారు. ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామాలకు వెళ్లి కొనుగోలు చేసే కాఫీ రేట్లు వివరించిన జిసిసి మేనేజర్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గల జీసిసి మేనేజర్ ఎస్.విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి గ్రామా గ్రామాలలో పర్యటించి కొనుగోలు చేసే కాఫీ రేట్లను రైతులకు తెలియజేశారు. గిరిజన సహకార సంస్థ జీకే విధి పరిధిలో గిట్టుబాటు ధరకు కాఫీ ని కొనుగోలు చేయడం జరుగుతుందని దళారులకు అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. అరబికా పర్చ మెంట్ కిలో 320 రూపాయలకు,అరబిక చెరి కిలో 170 రూపాయలకు, రోబస్టా కిలో 100 రూపాయలకు జిసిసి కొనుగోలు చేస్తుందని కావున రైతులు గమనించి జిసిసికి కాఫీని విక్రయించాలని సూచించారు. కాఫీ రైతులు జిసిసి అందిస్తున్న గిట్టుబాటు ధరను గమనించి నాణ్యమైన కాఫీ గింజలను జిసిసికి విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిసిసి సేల్స్ మెన్లు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రింతాడా పంచాయతీలో ప్రశాంతంగా ముగిసిన పేసా ఎన్నికలు





### పేసా గ్రామ కమిటీలో గెలుపొందిన వారిని అభినందించిన సర్పంచ్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ అధ్యక్షతన పేసా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ ఓ పి ఆర్ డి పాపారావు పర్యవేక్షణ అధికారిగా నిర్వహించిన పేసా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రెండు సెగ్మెంట్లలో మాత్రం ఎన్నికల ద్వారా ఉపాధ్యక్షుడు కార్యదర్శిని ఎన్నుకోవడం జరిగింది. అసరాడ పేసా గ్రామ సెగ్మెంట్ 1లో ఉపాధ్యక్షునిగా సింహాచలం కిల్లో, కార్యదర్శిగా తగ్గి సోమరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కడుగుల పెస గ్రామ సెగ్మెంట్ 2లో ఉపాధ్యక్షుడిగా వంతల సుబ్బారావు, కార్యదర్శిగా సోమల చిన్నమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. రింతాడ పేసా గ్రామ సెగ్మెంట్ 3లో సోమేల మురళిని ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా సాకేరి రాజేష్ కుమార్ ను కార్యదర్శిగా ఎన్నిక ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఊబ పొలం పేసా గ్రామ సెగ్మెంట్ నాలుగులో గమ్మెల కోటి బాబు ఉపాధ్యక్షులుగా,గెమ్మెల మల్లేష్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. దుచ్చరపాలెం పిసా గ్రామ సెగ్మెంట్ ఐదు లో సాగిన భీమేశ్వర పడాల్ ఉపాధ్యక్షులుగా,పాంగి కృష్ణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఏబులం గ్రామ సెగ్మెంట్ ఆరులో కంకిపాటి రమేష్ ఉపాధ్యక్షులుగా,గబులంగి దనేష్ కార్యదర్శిగా ఎన్నిక ద్వారా ఎన్నుకోవటం జరిగింది. కోరాపల్లి పేసా గ్రామ సెగ్మెంట్ 7 లో కొయ్యం ఇమ్మానుయేల్(సిద్దు) ఉపాధ్యక్షునిగా,గెమ్మెల ఏసుబాబులను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పేసా గ్రామ కమిటీలో గెలుపొందిన ఉపాధ్యక్షులు కార్యదర్శులకు పేసా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాపారావు, సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ, ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు కాసులమ్మ, లోవాకుమారి, పాల్స్ చిన్నారావు,జోగిపడాల్,లక్ష్మి, లలిత, సిద్దేశ్వర రావు. కూటమి నాయకులు పాండ్రాజు, శరబన్న దొర, సంజీవరావు, సత్యనారాయణ, కాంతమ్మ,పుష్పకుమారి, వైసీపీ నాయకులు వెంకటరావు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## కిషోరి వికాసం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 06.** బాల్య వివాహాలు, లైంగిక దాడులు, బేధింపులపై కిశోర బాలికలకు అవగాహన కల్పించినప్పుడే కిషోరి వికాస లక్ష్యం నెరవేరుతుందని మండల ఎంపీడీవో శ్రీ సాయి హర్ష, విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి, సిడిపిఓ వరాహాలమ్మ తెలిపారు. సోమవారం మండలం కేంద్రంలో గల స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కిషోరి వికాశ శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గ్రామాలలో ఉన్న పాఠశాలలో వసతి గృహాలలో ఉన్న బాల బాలికలకు, మధ్యలో బడి మానేసిన బాలురు బాలికలకు వేరువేరుగా కిషోరి సమూహాలుగా ఏర్పాటు చేయాలని, 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు కౌమార దశలో ఉన్న బాల బాలికలకు విద్య, ఆరోగ్యం, రుతుక్రమం పరిశుభ్రత, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, వృతి విద్య, స్వీయ సంరక్షణ అంశాలపై ఈ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. కిషోరి బాలికలకు వారి యొక్క హక్కులు, వాటి పరిరక్షణ, అధికారాలు, లింగ వివక్ష పై పూర్తి అవగాహన కల్పించాలని, ఎటువంటి హింసకు గురి కాకుండా ఉండటానికి తగిన విధంగా శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లబ్బూరు, కిలగడ వైద్య అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శిలు, ఏఎన్ఎమ్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఎమ్ఎల్ హెచ్పిలు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు, ఎడబ్ల్యూ డబ్ల్యూఎస్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్, వెలుగు సిబ్బంది, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.




## బెల్ట్ షాప్ కి లిక్కర్ సరఫరా చేస్తే...

● అమ్మిన షాప్ కి భారీ జరిమానా...
● రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్



**రాజవొమ్మంగి పెన్ పవర్ జనవరి 6** రంపచోడవరం ఏజెన్సీలో ఎన్ని మద్యం షాపులకు అనుమతులు ఉన్నాయి. అన్ని షాపులకు అనుమతి ఉందా??

మా పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయి. పది మద్యం షాపులు ఉన్నాయి. రంపచోడవరంలో రెండు, అడ్డతీగలలో రెండు, రాజవొమ్మంగిలు రెండు, మిగిలిన నాలుగు మండలాల్లో ఒక్కొక్కటి ఉన్నాయి. అన్నింటికీ అనుమతులు ఉన్నాయి.

బెల్ట్ షాపులు పెట్టుకోవడానికి ఏమైనా అనుమతులు ఉన్నాయా, చాలాచోట్ల బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉండడానికి కారణాలేమిటి??

బెల్ట్ షాపులు పెట్టుకోవడానికి ఎటువంటి అనుమతులు ఉండవు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కచ్చితంగా పటుకుని కేసులు నమోదు చేస్తాం. అనధికారంగా అమ్మే షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం.

ఒకవేళ బెల్ట్ షాపులలో లిక్కర్ పట్టుబడితే, అమ్మిన మెయిన్ షాపుపై చర్యలు ఉంటాయా? ఉండవా?? బెల్ట్ షాపులో బిక్కర్ పట్టుబడితే సంబంధిత
వ్యక్తులపై చర్యలు ఉంటాయి. అదే విధంగా ఏ షాపులో కొనుగోలు చేశారు అనే విషయాలు విచారణలో నిర్ధారణ అయితే సంబంధింత ప్రభుత్వ షాప్ కి భారీ జరిమానా వేయడం జరుగుతుం

# ఐ టి డి ఎ,మ్యాక్స్ సంస్థ కిలో కాఫీ పండ్లు 44 రూపాయలకు,దళారులు 55 రూపాయలకు. కొనుగోలు

- కాఫీ రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి
- ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 6:-** ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సేగ్గే సత్తిబాబు. సోమవారం మాట్లాడుతూ మన్యంలో పండే కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉన్నప్పటికీ, ఈ ఏడాది మన్య ప్రాంతంలో కాఫీ దిగుబడి గణనీయంగా తగ్గిందన్నారు. దీనికి తోడు ఈ మధ్యకాలంలో వరుసగా వచ్చిన అల్పపీడన ప్రభావాల కారణంగా కురిసిన వర్షాలకు కాఫీ పంట పూర్తిగా రాలిపోయిందన్నారు. దీనివలన కూడా రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కాఫీ పంటకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేస్తామన్న పాడేరు ఐటీడీఏ, మ్యాక్స్ సంస్థలు కాఫీ పండ్ల ధర కిలో 44 రూపాయలుగా ప్రకటించి లైజన్ వర్కర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారన్నారు. అదే క్రమంలో దళారులు 55 రూపాయల వరకు కొనుగోలు చేస్తుండడంతో అంతంత మాత్రంగా కాఫీ దిగుబడి వచ్చిన కాఫీ రైతులు దళారులను ఆశ్రయించి కాఫీ పండ్లనుఅమ్ముకుంటున్నారన్నారు. పాడేరు ఐటిడిఏ ద్వారా మాత్రమే కాఫీ కొనుగోలు చేయాలని దళారులను నమ్మి కాపీ రైతులు మోసపోవద్దని అధికారులు చెబుతున్నప్పటికీ, ఐటీడీఏ, మ్యాక్స్ సంస్థలు కాఫీ కొనుగోలు నిమిత్తం లైజన్ వర్కర్లను నియమించి కాఫీ కొనుగోలు చేస్తున్నప్పటికీ, అధికధరచెల్లించేదళారులను మాత్రమే కాఫీ రైతులు ఆశ్రయిస్తున్నారన్నారు., దీనివలన కాఫీ రైతులకు కొంత నష్ట నివారణ చేకూరే పరిస్థితి ఉందన్నారు. అదే ధరను ఐటిడిఏ, మ్యాక్స్ సంస్థలు చెల్లించి కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో కాఫీ రైతులు లైసెన్ వర్కర్లకు కాఫీ పండ్లు అమ్మే పరిస్థితి ఉండదని దీనిని అధికారులు గుర్తించాలన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటైన పాడేరు ఐటిడిఏ, మ్యాక్స్ సంస్థలు గిరిజనులకు గిట్టుబాటు ధర చెల్లించి కాఫీ పండ్లు కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదికకు 30 ఫిర్యాదులు





**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 06 :**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్. అదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎం దేవ ప్రసాద్, ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వేదిక కార్యక్రమంలో పా ల్గొని ప్రజా సమస్యలను చట్ట పరిధిలో సత్వర మే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. సోమవా రం జిల్లా పోలీసు కార్యలయం లో ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కు వచ్చిన 30 ఫిర్యాదుల లో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరి యు చీటింగ్ తదితరలి ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా అదన పు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీల ను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్య లను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎం దేవ ప్రసాద్ గారు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్బీ డిఎస్పీ బి.అప్పా రావు , ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు తప్పకుండా పరీక్షలు చెయ్యాలి.

ఆరోగ్య శాఖ కేంద్ర రీజినల్ అధికారి డాక్టర్ ప్రీతం.



**చింతపల్లిపెన్ పవర్ జనవరి 6:-** చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా హెచ్ఐవి పరీక్షలతోపాటు వివిధ రకాల పరీక్షలను నిర్వహించాలని ఆరోగ్యశాఖ కేంద్రా రీజినల్ అధికారి డాక్టర్ జెఏ ప్రీతం అన్నారు. సోమవారం అల్లూరి జిల్లా ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ క్లస్టర్ ఇన్చార్జి రామచంద్రరావు తో కలిసి చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాంతీయ ఆసుపత్రి ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ వైద్యాధికారిణి ఇందిరా ప్రియాంక సమక్షంలో ఐసిటిసి కేంద్రాన్ని సందర్శించి ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ కేంద్రంలో నమోదవుతున్న గర్భిణీ స్త్రీల పరీక్షల పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఐసిటిసి విభాగం సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి, గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి తో పాటు రక్తపోటు, పచ్చకామెర్లు, షుగర్, మూత్ర, గనేరియా, సిపిలిస్ వంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలు నిర్వహించిన గర్భిణీ స్త్రీలలో ఈ లక్షణాలు ఎంతమందికి నమోదు అవుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ లక్షణాలున్న గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా మందులు వాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ కౌన్సిలర్ మధుబాబు, ల్యాబ్ టెక్నీషియన్ నెల్లి గోవింద్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త పోయిపల్లి లో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు





- వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ
- పేసా గ్రామ సభ ఎన్నికలు పారదర్శకంగా జరపండి.

**పాడేరు,పెదబయలు పవర్ జనవరి 6.** పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతి కొత్త పోయిపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్ వద్ద పలు సమస్యలు విన్నవించుకున్నారు.
ముఖ్యంగా జేజేఎం కింద బోర్ మంజూరు అయినప్పటికీ కనెక్షన్లు ఇవ్వలేదని, తాగునీరు సరి పోవటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.కలెక్టర్ స్పందిస్తూ అక్కడ ఉన్న ఊట నీటిని స్టోర్ చేసి పంపింగ్ ద్వారా సరఫరా చేయడానికి, మిగిలిన నీటిని సాగుకు మళ్ళించడానికి గల అవకాశాన్ని పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.వాటర్ అండ్ సానిటేషన్ కమిటీల ఎన్నికలు ఒక వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో చెరువు నిండి కిందన ఉన్న పొలాలు ముంపుకు గురవుతున్నాయని,దాని వల్ల నష్టపోతున్నామని కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు (ఎన్ఆర్ఇజిఎస్) కింద ప్రవాహ మల్లింపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పాటశాల శిధిలావస్థకు చేరుకున్నందున నూతనంగా నిర్మిస్తున్న పాటశాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పాటశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించడంతో పాటు విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు.పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఎక్కాలు చదివించడం, ఇంగ్లీష్ చదివించడం లెక్కలు చేయించడం చేసి సంతృప్తి వ్యక్త పరిచారు.బేస్ లైన్ పరీక్షలో సి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులతో లెక్కలు చేయించి,వారు మెరుగుపడటం పట్ల అభినందించారు.
గ్రామంలో 53 గృహాలుండగా 20 మంది డిగ్రీ చదువుకుని ఖాళీగా ఉండటాన్ని గుర్తించిన కలెక్టర్ వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందిస్తామన్నారు.అక్కడ అందరూ (పివిటిజి) తెగకు చెందిన వారే ఉన్నారని, ఎవరికీ స్వంత ఇల్లు లేదని తెలుసుకుని (పిఎంఎవై) కింద మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు.
అదే గ్రామంలో జరుగుతున్న పేసా గ్రామ సభ ఎన్నికల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ ఎన్నిక విధానాన్ని పరిశీలించి ఎటువంటి అవకతవకలు అవకాశం లేకుండా పాదర్శకంగా నిర్వహించాలన్నారు.
కొత్త పోయిపల్లి,వాకపల్లి గ్రామాలకు చెందిన 274 మంది ఓటర్లలో కోరం కు సరిపడా 93 మంది హాజరు కావడంతో ఉపాధ్యక్ష, కార్యదర్శిల ఎన్నికలు నిర్వహించారు.
ఈ ఎన్నికలలో పాంగి భాస్కర రావు, %o/శీ% కామేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా, పాంగి బాష్కర రావు %o/శీ% కిత్తన్న కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ పూర్ణయ్య, పేసా ఎన్నికల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధక శాఖ ఎడి రాజా రవికుమార్,పోలింగ్ అధికారి వి.చలపతి రావు,సర్పంచ్ బట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 19.న ఆదివారం శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి సంక్రాంతి తీర్థ మహోత్సవాలు,





- ఉత్సవాలు ప్రకటించిన ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు.
- ఈ ఏటా ఘనంగా అమ్మవారి తీర్థాన్ని నిర్వహిస్తామని వెల్లడి.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 6.** పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటి నిర్వహించి సమావేశంలో శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే సంక్రాంతి మహోత్సవాలు ఈ ఏడాది కూడా జనవరి 19.తేదిన నిర్వహించేందుకు ప్రకటించారు,అనంతరం భక్తులు వేసిన అమ్మవారు హుండీ కానుకలు లెక్కించారు.
ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసన సభ్యులు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి ఆనవయితీగా ప్రతి ఏడాది జరుపుకునే సంక్రాంతి మహోత్సవాలు ఈ ఏడాది ఈ నెల 19.తేదీన నిర్వహించడానికి నిశ్చయించామన్నారు.
ఈ యొక్క మహోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వాములుగా అందరూ కలిసి విజయవంతం చేయాలని శాసన సభ్యులు కోరారు తీర్థం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, విద్యుత్ దీపాలంకరణతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు,
అదే విధంగా ఆ రోజు అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి తీర్థాన్ని పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు కోరారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు,మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు,గ్రామ పెద్దలు సాగిన గంగన్న పడాల్, పలాసి కృష్ణారావు,ఆలయ స్థల దాతలు లకే ఈశ్వరమ్మ, వర్తక సంఘం పెద్దలు,ఉడ త్రినాధ్,రామ మెడికల్ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,



## జడ్పీ నిధులతో డ్రైనేజీ పనులను ప్రారంభించిన జడ్పిటిసి,ఎంపీపీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచులా పంచాయతీలో సిరిబాల గ్రామంలో జడ్పీ నిధులతో నిర్మిస్తున్నటువంటి డ్రైనేజీ పనులను గూడెం కొత్తవీధి జడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధులతో సుమారు 50 మీటర్ల డ్రైనేజీ పనులు చేపట్టటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, పేసా కమిటీ ఉపాధ్యక్షులు కోటి, కార్యదర్శి మోహన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపల రాజేష్, లొంజా గణపతి, అరడ సత్తిబాబు, నూతన్, సుదర్శన్,బంగారు రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దారుఢ్య పరీక్షలు జనవరి 11కి వాయిదా

మార్పును గమనించాలని అభ్యర్థులకు పిలుపునిచ్చిన జిల్లా

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ జనవరి 06 :** స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియా మకాలకు జనవరి 8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులోనిర్వహించాల్సిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను జన వరి 11వ తేదీకి రాష్ట్ర పోలీసు నియామక మండలి వా యిదా వేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 6న తెలిపారు.వైకుంఠ ఏకాదశి మరి యు శాంతిభద్రతల పరిరక్షణ విధులను పోలీ సుశాఖ నిర్వహించాల్సి ఉన్నందున జనవరి
8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించాల్సిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను జనవరి 11న నిర్వహిస్తామన్నారు. కావున, జనవరి 8న పి.ఎం.టి. మరియు పి.ఈ. టి. పరీక్షలకు హాజరుకావాల్సిన అభ్య ర్థులు జనవరి 11న ఉదయం 5 గంటలకు యధావి ధిగా పరేడ్ గ్రౌండు నందు హాజరుకావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. అభ్యర్థులు ఈ మార్పును గమనించి, గతంలో తమకు కేటా యించిన జనవరి 8వ తేదీకి బదులుగా జనవరి 11న పోలీసు పరేడ్ గ్రౌండు నందు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు యధావిధిగా హాజరుకావాలని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ ప్రకటనలో కోరారు.




## పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు వాయిదా

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 06 :** పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పి.ఎం.టీ.పి.ఈ టి. 8 వ తేదీన జరగవలసి న,పరీక్షలు వైకుంఠ ఏకాదశి మరియు ఇతర శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జనవరి 11 వ తేది నాటికి పోలీస్ కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు వాయిదా వేయడం జరిగింది.జనవరి 8 తేదీన హాజరు కావలసిన అభ్యర్థులు 11వ తేదీన హాజరు యధావిధిగా కావలసిందిగా పరీక్షలకు హాజరు కావాలని తెలియజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విశాఖపట్నం, జనవరి 06 ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక ప్రక్రియ లో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం,అనకాపల్లి
మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలు సం బంధించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక వ్రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు విశాఖపట్నం, కైలాసగిరి వద్ద గల డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం నందు జనవరి 8 వ తేదీన జరుగునున్న పోలీస్ కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు వైకుంఠ ఏకాదశి మరియు ఇతర శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జనవరి 11 వ తేది నాటికి పోలీస్ కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీ క్షలు వాయిదా వేయడం జరిగింది. జనవరి 8 తేదీన హాజరు కావలసిన అభ్యర్థులు 11వ తేదీన హాజరు యధావిధిగా కావలసిందిగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు ప్రకటన ద్వారా తెలిపారు.నోటిఫికేషన్ షెడ్యూల్ మేరకు జనవరి 8 తేది మినహా మిగిలిన తేదీల్లో దేహ దారుఢ్య పరీక్షలు యదావిధిగా జరుగుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. కావున కాల్ లెటర్ లో తెలిపిన నిర్దేశించిన తేదీలు, సమయానికి అభ్యర్థులు హాజరు కాగలరని జిల్లా ఎస్పీ తెలి పారు.

## ఏ.పీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్

- అసోసియేషన్ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**
విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ నందు ఆంధ్రప్రదేశ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసో సియేషన్ విశాఖపట్నం జిల్లా ఎన్నికలు రాష్ట్ర పరిశీలకులు పెద్దలు ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి , దురాణి ,కిషోర్ మరియు సుధాకర్ ఆధ్వర్యం లో సోమవారం ఎన్నికలు నిర్వ హించారు,. ఈ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా ధర్మాల రాజశేఖర్ రెడ్డి , సెక్రటరీగా సరగడ ఈశ్వరరావు ,కోశాధికారిగా విప్పర్తి లక్ష్మీనారా యణ , అసోసియేట్ ప్రెసిడెంట్ గా బి.వి.ఎస్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సత్యరావు, మరియు మిగతా సభ్యులు ఎన్నిక కాబడ్డారు,

# మోదీ పర్యటన విజయవంతానికై ఎమ్మెల్యే పల్లా పిలుపు





- ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది...పల్లా
- గాజువాకలో కూటమి నేతల ముఖ్య సమావేశం

**గాజువాక: పెన్ పవర్, జనవరి 06:**రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖకు విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్రం తరపున అఖండ స్వాగతం పలుకుతున్నట్లు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు.ఈ మేరకు పాత గాజువాక పార్టీ కార్యాలయం ఆవరణలో కూటమి ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలిపారు.నగరంలోని సంపత్ వినాయక ఆలయం నుంచి సభ జరిగే ఏయూ ఇంజినీరింగ్ గ్రౌండ్స్ వరకు దారిపొడవునా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.కోట్లాది రూపాయలతో చేపట్టే అనేక ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఆర్థిక కష్టాల నుంచి ప్లాంట్ ను కాపాడింది ఎన్డీయే కూటమి అన్నది ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.మోదీ రాకతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయని చెప్పారు.గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించినా ఆ పార్టీ నేతల్లో ఇంకా అహంకార భావం తగ్గలేదన్నారు.అన్ని జిల్లాల నుంచి మోదీ సభకు జన సమీకరణ చేస్తున్నామని గాజువాక నుంచి బస్సుల ఏర్పాటుతో పాటు సభకు వెళ్ళేవారికి అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించామన్నారు.నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు,భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,కూటమి కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,దల్లి గోవింద్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుచ్చా విజయ్ కుమార్,నేతలు గడసాల అప్పారావు,విజయ్ కుమార్,అనంత లక్ష్మీ,కృష్ణంరాజు,ఇల్లపు ప్రసాద్,పాల్తేటి పెంటారావు,మహమ్మద్ రఫీ,జ్యోతి,భువనేశ్వరి,పల్లా రమణ,ముసలయ్య,గోమాడ వాసు,సింగూరు అనంత్ తదితరులు పాల్గొన్నారు

## కూటమి పార్టీలతో విస్తృత స్థాయి సమావేశం

- ప్రభుత్వ విప్ , విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు





**ఎన్.ఏ.డి, పెన్ పవర్, జనవరి 06 :**విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం , గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్ , విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబా బు ఆధ్వర్యంలో కూటమి పార్టీలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది విస్తృత స్థాయి సమావేశం లో జీ.వి.ఎం.సీ అధి కారులు ,టీ.డీ.పీ ,బి.జె.పి,జనసేన,ముఖ్య నా యకులు ,మహిళా నాయకులు,టీ.డీ పీ వార్డ్ కార్పొరేటర్లు, కార్యకర్తలు ,సచివాలయం సిబ్బం ది పాల్గున్నారు.సమావేశం లోగణబాబు మా ట్లాడుతూ బుధవారం నాడు అభివృద్ధి కార్యక్ర మాల శంకుస్థాపనకు భారత ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ విశాఖ జిల్లాకు విచ్చేనున్న సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్య మం త్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, పశ్చి మ నియోజకవర్గం నుండి కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడి రోడ్ షో మరియు బహిరంగ సభ కు విజ యవంతం చేయాలని సమావేశంలో తెలియజే సారు.

ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం నుండి కూటమి పార్టీ ముఖ్య నేతలు, ప్రభుత్వ అధికా రులు వార్డ్ కార్పొరేటర్లు ,మహిళా నాయకులు , సచివాలయం సిబ్బంది మొదలగున్నవారు పా ల్గొన్నారు.

## పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలివ్వండి

- రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేసిన పీసా సభ్యులు,ఉప సర్పంచ్



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్ జనవరి6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో జీకేవీది పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలను సర్వే నెంబర్లతో సహా తమకు అందజేయాలని స్థానిక ఉపసర్పంచ్, పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు డిమాండ్ చేశారు.సోమవారం రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయని ప్రభుత్వ స్థలాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ భూములను ప్రజా ప్రయోజనాల రీత్యా మాత్రమే వాడుకోవాలని కొంతమంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతుండడంతో పంచాయితీ అభివృద్ధికి తీరని నష్టమన్నారు.నిరుద్యోగుల కొరకు షాపులు నిర్మించి జీవనోపాధికి అవకాశాలు కల్పించాలన్న సొంత భూములంటూ కొంతమంది అడ్డుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకి అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వానికి సంబంధించిన భవనాలు నిర్మించాలన్న పంచాయితీ సర్పంచ్,పీసా కమిటీ సభ్యులుగా తెలుసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. పంచాయితీ పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఎంతుందో పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు.ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, వైస్ సర్పంచ్ రాంబాబు,వైసిపి నాయకులు అరుణ్ కుమార్, పీసా కమిటీ ఉపాధ్యక్షులు లకే రామచంద్ర, పరమేశ్వరరావు, పీసా కమిటీ కార్యదర్శులు భూపతి,రవి,గిరి బిజెపి నాయకులు వనపల జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈగల్ (డిలీట్ యాంటీ నార్గోటిక్స్ గ్రూప్ ఫర్ లవ్ ఎన్ఫోర్స్మెంట్) ఐజీ.ఆర్కే.రవి కృష్ణ.





**పాడేరు,పెన్ పవర్ జనవరి 6.**అల్లూరి జిల్లా పాడేరు. ఐ.జి ఆర్కే.రవికృష్ణ
నాయకత్వంలో ఏ.ఎస్.ఆర్ జిల్లా పోలీసు శాఖ (ఎ.సి.బీ) సిబ్బందితో 8 ఎకరాల గంజాయి పంట సాగు ధ్వంసం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా.పోలీసు బృందం ఈగల్ ఐ.జి ఆర్కే. రవి కృష్ణ. ఎస్పీ ఈగల్.నాగేష్ బాబు. ఎస్ఆర్ ఎస్.పి అమిత బర్ధర్.ఐపీఎస్ ప్రమోద్. సిఐ.జి.మాడుగుల సిఐ.పాడేరు ఎస్పై పెదబయిలు రెవెన్యూ ఆటవి శాఖ నాయకత్వంలో పాతపాడు గ్రామం పెదబయలు మండలంలో సుమారు ఎనిమిది ఎకరాలు గంజాయి కనిబిస్ సాగును విజయవంతంగా నాశనం చేశారు. ఇది అక్రమ సాగు నియంత్రణ కోసం చేపట్టిన ప్రాధాన్యమైన ఆపరేషన్.

ఈ ఆపరేషన్ లో డ్రోన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సేవలు ఏ.ఐ.టూల్స్ ను ఉపయోగించి ఈ గంజాయి పంటలను గుర్తించి వాటిని నాశనం చేయడంలో సహకరించాయి. ఇప్పటివరకు ఏఎస్ఆర్ జిల్లా మొత్తం 2000 ఎకరాలను డ్రోన్ సర్వే బృందం పర్యవేక్షించింది డ్రోన్ సేవలు ద్వారా అక్రమ మాదకద్రవ్య ఉత్పత్తి పెరుగుతున్న ముప్పును ఎదుర్కొను ప్రత్యానమయ ఎదుర్కొని ప్రయత్నం కొనసాగుతుంది.

ఈ ఆపరేషన్ లో భాగంగా ఐ.జి.ఆర్కే రవికృష్ణ.

ఎస్పి ఈగల్ నగేష్ బాబు.ఎస్పి అమిత్ బర్దర్.వ్యక్తిగతంగా పాతపాడు గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు ఈ సమావేశంలో గ్రామస్తుల అలాంటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రతిజ్ఞ చేయించి గ్రామానికి ప్రత్యానమయ పంటలు అందించడానికి పోలీస్ శాఖ సాయం అందించడానికి రైతుల మధ్యలో వాగ్దానం చేశారు.ఈ ఏడాది పాతపాడు గ్రామంలో రాజమ కింగ్స్ బిన్స్ మిల్లెట్ ప్రత్యానమయ... పంటలను అందజేయడం జరుగుతుందని. ఏఎస్ఆర్

పోలీస్ విభాగం స్థానిక గ గ్రామాలతో కలిసి మరింత శాశ్వతమైన చట్టబద్ధమైన వ్యవసాయ పద్ధతుల వైపు మారెందుకు సహాయం చేయడంలో నిబద్ధంగా ఉంటుంది అన్నారు

ఈ విధంగా ప్రాంతం కోసం మెరుగైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది. సదర్ గంజాయి మహమ్మారిని నివారించడానికి చేస్తున్న ఈ చర్యలు ప్రజలందరూ అర్థం చేసుకొని ఏమైనా డ్రగ్ సమస్యలు ఉంటే ఈ.నంబర్1972.కి కాల్ చేసి పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని మనవిచేశారు.



## డౌనూరులో ప్రశాంతంగా 'పీసా' ఎన్నిక



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 6:**
ఎట్టకేలకు డౌనూరు పీసా కమిటీ ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. పిసా కమిటీ కార్యదర్శిగా పండగ దావీదు ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా దొండ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈనెల 3న డౌనూరు పీసా కమిటీ ఎన్నిక నిర్వహించ తలపెట్టినప్పటికీ, వాదోపవాదనుల నడుమ ఎన్నిక వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే ఎట్టకేలకు స్థానిక టీడీపీ నేతలు గోమం రామకృష్ణరాజు, పొట్టిక నూకరాజు, కిముడు శ్రీరాములు, లేగుల పుష్పలత, స్థానిక వైసీపీ నేతలు డౌనూరు సర్పంచ్ పొట్టిక భవాని, జడ్పిటిసి వారా నూకరాజు, ఎంపీటీసీ బిడిజన అప్పారావు, పొట్టిక పోతురాజు. చలపతి. దేవాజీ వరహాలు, దుంపరాజు డౌనూరు గ్రామ పెద్దలు సమక్షంలో పీసా ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది.

# స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో చంద్రబాబు పాలన

- ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన లో కీలకమైన అభివృద్ధి ప్రకటన చేస్తారు
- ఐదు రూపాయలతో పేదలకు వైసిపి ప్రభుత్వం అన్నం పెట్టలేకపోయింది
- కూటమి ప్రభుత్వ పాలన చూసి ఓర్వలేక వైసిపి నాయకులు బురద జల్లుతున్నారు
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

**ఆముదాలవలస, పెన్ పవర్, జనవరి 06 :**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధన దిశగా పయనిస్తోం దని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు.సోమవారం మధ్యాహ్నం ఆముదలవలస లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.ప్రజల అకాంక్షలకు అనుగుణం గా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నా రు. ముఖ్యంగా ఎన్నికల హామీల లో భాగంగా సామాజిక పింఛన్లను 3000 నుంచి 4000 రూ పాయలకు పెంపు, ఐదు రూపాయలకే పేదలకు అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిందన్నారు. గత దీపావళి నుంచి.ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండ ర్ ల పంపిణీ కూడా ప్రారంభించింది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అనుసరించిన వైఖరి కార ణంగా ఖజానా ఖాళీ అయినప్పటికీ. చంద్రబా బు నాయుడు ముందు చూపు , పరిపాలన దక్ష తతో రాష్ట్రంలో పరిస్థితులు క్రమంగా చక్కబడు తున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం లో జీతం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితిలో కొట్టు మిట్టాడిన.. ప్రభుత్వ ఉద్యోగులకు ఖచ్చితంగా ఒకటో తేదీనే జీతాల చెల్లింపు కొనసాగుతోంద న్నారు. తాజాగా విద్యార్థులకు కూడా బడి భోజ నం పథకం జనసేన విజ్ఞప్తితో డొక్కా సీతమ్మ పేరిట ప్రారంభమైందన్నారు. మరో వైపు విశాఖ తో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా కార్యచరణను కూటమి ప్రభుత్వం అ మలు చేస్తోందన్నారు.రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో ఉత్తరాంధ్ర ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం, మరోవైపు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నేతృత్వం లో ఉత్తరాంధ్ర ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల ఎనిమిదో తేదీన విశాఖపట్నం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో.. ప్రజలలో మరింతగా ఆశావహ దృక్పథం ఏర్ప డిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఖచ్చితంగా ఉత్తరాంధ్ర సమస్యలు పరిష్కారాని కి, అభివృద్ధికి దోహదపడే విధంగా విశాఖ వేదిక గా కీలకమైన ప్రకటనలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనించడం ఖాయమన్నారు. అయినప్పటికీ కూడా పేదలకు ఐదు రూపాయ లతో పట్టెడు అన్నం పెట్టలేకపోయినా గత వైసిపి ప్రభుత్వ నాయకులు.కూటమి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు.కష్టపడిన వారందరికీ గుర్తింపు ఉంటుం ది .తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందని తెలుగు శక్తి అధ్య క్షుడు బి.వి.రామ్ అన్నారు. అయితే సదరు వ్యక్తులను గుర్తించే క్రమంలో కాస్త ఆలస్యమై నప్పటికీ తప్ప కుండా తగిన న్యాయం జరు గుతుందని వ్యాఖ్యానించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అరాచకాలను ఎదిరించిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని బి.వి.రామ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.




## మద్యం మత్తులో కొత్తపాలెంఘాట్ లో పడి ఉన్న వ్యక్తి

ఇతను ఎవరో తెలియదు- వివరాలు తెలిస్తే తెలపగలరు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీలో కొత్తపాలెం ఘాటి వద్ద 5వ తేదీ సాయంకాలం అపరిచిత వ్యక్తి మద్యం మత్తులో పడి ఉండటం చూసి, వంచుల సర్పంచ్,ఇతరులు గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ ఎస్ఐ అప్పలసూరికి సమాచారం అందించారు. మద్యం మత్తులో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి వెంటనే ఆసుపత్రికి తరలించాలని ఎస్సై అప్పల సూరి సూచించడంతో స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. అయితే అపస్మారక స్థితిలో మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ఈ ప్రాంతానికి చెందిన వాడు కాదు అని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తి అని స్థానికులు తెలిపారు. గూడెం కొత్త వీధి ఎస్సై అప్పలసూరి సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కొత్తపాలెం ఘాటీలో మద్యం మత్తులో పడి ఉన్న వ్యక్తిని గుర్తించితే గూడెం కొత్త వీధి సీఐ, మరియు ఎస్ఐలకు తెలియచేయాలని, ప్రస్తుతం మద్యం మత్తులో పడి ఉన్న వ్యక్తికి చింతపల్లి గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మద్యం మత్తులో పడి ఉన్న వ్యక్తి యొక్క బంధువులు కానీ మిత్రులుగాని గుర్తించగలిగితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సంప్రదించగలరని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## చిల్డ్రన్స్ డైనింగ్ పి.జె.ఎస్ పాల్ ఫౌండేషన్

ఆర్థిక సాయంతో ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు.







**ఎన్.ఏ.డి. పెన్ పవర్, జనవరి 06 :**జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 91వ వార్డు లక్ష్మి నగర్ ,గోపాలపట్నం లో, సోమవారం మండల ప్రాథమిక పరిషత్ స్కూల్ లో పి.జె. ఎస్.పాల్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ డైనింగ్ హాల్ను ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో పి.జె.ఎస్ పాల్ ఫౌండేషన్ సభ్యులు శ్యామలరాజు , ప్రసా ద్ , పీటర్ , హెడ్ మాస్టర్ మోహనరావు, స్కూ ల్ కమిటీ సభ్యులు,దుర్గేష్ ,శ్రీను,ఉమామహే శ్వరరావు,టీ.డీ పీ నాయకులు బంగారు తుల సిరామ్ ,నరవ అనూష , వంగూరి గణేశ్వర రావు ,అలజంగి శ్రీను ,రామకృష్ణ , మొదలగున్న వారు పాల్గొన్నారు.

## బాలేసు పంచాయితీలో గ్రామసభ సమావేశం ..



**గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్, జనవరి 06,**
మండలంలోని బాలేసు పంచాయితీలో సోమవారం గ్రామ సభ సమావేశం సర్పంచ్ మండంగి కళావతి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు
ఈ సభకు పంచాయితీ సెక్రటరీ బిడ్డక. కృష్ణారావు ,మరియు వీ ఆర్ ఓ శంకరరావు పాల్గొన్నారు,కార్యదర్శి మాట్లాడుతూ.. జిపిడిపి గ్రామపంచాయితీ అభివృద్ధి ప్రణాళిక పై చర్చించి తీసుకున్న నిర్ణయాలను ఈ గ్రామ సభలో ఆమోదం గూర్చి వివరించడం జరిగింది, అలాగే 2025- 26 సంవత్సరం సాధారణ గ్రామసభ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించిన 29 అంశాలపై సమీక్షలు మరియు ప్రగతి నివేదికలు చదివి ప్రజలకు వినిపించడం జరిగింది. గ్రామ సర్పంచ్ మండంగి.కళావతి మాట్లాడుతూ... వ్యవసాయ విస్తరణ, భూమి అభివృద్ధి పనులు మరియు భూసార పరిరక్షణ వాటర్ షెడ్లు, చిన్న తరహా అటవీ ఉత్పత్తులు గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాలు పై ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలేసు పంచాయతీ 6 గ్రామాల ప్రజలు, మరియు సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, పిసా చట్టం ఉపాధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి గణపతి. తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్ ,కురుపాం శాసనసభ్యురాలు..





**గుమ్మలక్ష్మీపురం జనవరి 06 పెన్ పవర్.** బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు బేబీ నాయన ఆహ్వానం మేరకు వేణుగోపాల స్వామి పూజ కార్యక్రమంలో సోమవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ మేరకు బొబ్బిలి కోటలో జరిగిన పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడవాలని, ఈ కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయన , సుజయ్ కృష్ణ, కోలా రంజిత్ కుమార్, రామ కృష్ణ ( ఆర్ కే), మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంప,తుమ్మలబంధలో ఏకగ్రీవం, కొయ్యూరు, కొండగోకిరి లో ఎన్నిక





**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 6:** టిడిపి, బిజెపి, జనసేన, వైసిపి అరే బేధం లేకుండా, గ్రామాభివృద్ధికై ఏకతాటిపైకి రావాలని భావించిన నేతలు, ఏకాభిప్రాయంతో పిసా ఎన్నికలను ఏకగ్రీవం చేశారు. జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్, ఎంపీపీ బడుగు రమేష్ బాబు నేతృత్వంలో ఇరు పార్టీల నేతలు బి. శివరామరాజు, సర్పంచ్ త్రినాథ్ మూర్తి పడాల్, కోసూరి రాంబాబు, ఆగూరు రాంబాబు తదితర ఇరుపార్టీ నేతలు కలిసి తుమ్మల బంధ, మంప ఎన్నికలను ఏకగ్రీవంగా ముగించారు. మంపలో సాగిన రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్ గా, ఇంగువ అనంతలక్ష్మి కార్యదర్శిగా, తుమ్మలబందలో ఆగూరు సత్తిబాబు వైస్ ప్రెసిడెంట్ గా, గడుతూరి కొండబాబు కార్యదర్శిగా ఎందుకయ్యారు. ఇక కొయ్యూరులో ఎన్నిక అనివార్యమవగా వైస్ ప్రెసిడెంట్ గా వీరయ్య దొర, వసపరి బుజ్జిబాబు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కాగా కొయ్యూరులో అనిసెట్టి చిరంజీవి, సర్పంచ్ మాకాడ బాలరాజు, ఎంపీటీసీ మల్లికార్జున్, తోటదొరబాబు, మేడిబోయిన సత్తిబాబు మేడిబోయిన చిన్న, బూర్గులయ్య, మొట్టడం అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాకా కొండ గోకిరిలో ఎన్నిక నిర్వహించగా, వైసీపీ మద్దతు దారులకు 236 కు 236 ఓట్లురాగా, టిడిపికి ఒక్క ఓటు రాలేదు. వైస్ ప్రెసిడెంట్ గా పల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా మడకం గోపి ఎన్నికయ్యారు. ఇక తులబాడలో ఆదివాసి గిరిజన సంఘంనుండి వైస్ ప్రెసిడెంట్ గా కిల్లో శంకర్, కార్యదర్శిగా గెమ్మెలి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా మారుమూల బూదరాళ్లలో కోరం లేక వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అయితే ఈ నిర్ణయం పై టిడిపి నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కోరం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా వాయిదా వేశారంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# తల్లికి వందనం ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలి -ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 06)** :రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలనే ఆలోచన సరికాదని ఇప్పటికే ఎంతోమంది పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, గత వైసిపి ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తుందని ఎన్నికల ప్రచారంలో ఎంతో బహాటంగా ప్రచారం చేసి ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంత మందికి 15 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం వస్తే ఇస్తామని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి విద్యార్థులకు అన్యాయం చేయడం సరి కాదన్నారు. ఇప్పటికైనా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఈ విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులను ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకి శ్రీకారం చుడతామని హెచ్చరిక చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కిరణ్, హర్షిత, శృతి,రాజు, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో 'ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్'డే

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 6:** మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల 5వ తేదీన 'ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్'డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సిడిపిఓ విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్టు పరిధిలోని సుమారు 150 అంగనవాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయబడిందన్నారు. ఇందులో భాగంగా సోమవారం కించవానిపాలెం, సింగవరం కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతీ ప్రీస్కూల్ పిల్లల తల్లులు, గ్రామస్తులు హాజరు అయ్యారన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు కేంద్రంలో సిలబస్ ప్రకారం నంబరు కాన్సెప్ట్ గురించి తెలియజేయటకై పిల్లలతోనే కూరగాయల మార్కెట్, కూరగాయల ధరలు




పలికించటం జరిగిందన్నారు. ఈ విధంగా ప్రతినెల ఒక కాన్సెప్ట్,రైమ్స్ అన్నీ పిల్లలకు నేర్పించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు కొండమ్మ, కనకమహాలక్ష్మి, రెండు కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు ను రద్దు చేయాలని చమ్మచింత రైతులు ఆందోళన.....





**రైతులకు ఉపయోగపడని రెవెన్యూ సదస్సులు ఎందుకు.?**
**నాతవరం పెన్ పవర్ (జనవరి 06)** :రైతులకు ఉపయోగపడని రెవెన్యూ సదస్సులో ఎందుకని, చమ్మచింతలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును రద్దు చేయాలంటూ రైతులు ఆందోళన చేశారు.సోమవారం మండలంలో గల చమ్మ చింత గ్రామంలో ఆర్ఎస్డిటి శివ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు.ఈ రెవెన్యూ సదస్సులో చమ్మ చింత రైతులు శివలంక సత్యనారాయణ, వైస్ సర్పంచ్ అప్పన్న దివానం, విజయ్ తదితరులు తమకు 2018 వరకు పాసుబుక్కులు ఉన్నాయని,ఆన్లైన్ కూడా ఉందని,అయితే 2018 నుండి వారసులు చనిపోయిన తర్వాత పాస్ బుక్కులు ఇవ్వకపోవమే కాకుండా తమ భూములు ఆన్లైన్లో లేవని రైతులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతు శివలంక సత్యనారాయణ మాట్లాడుతూ తమ భూములు ఆన్లైన్లో లేకపోవడం వలన రిజిస్ట్రేషన్లు కావడం లేదని ఆయన అన్నారు. అంతేకాకుండా గత 5 ఏళ్ల నుండి రైతు భరోసా లేదని, చమ్మ చింత రైతులకు బ్యాంకు రుణాలు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విత్తనాలు తదితర సౌకర్యాలు కూడా తమకు అందటం లేదని అన్నారు.ఈ సమస్యను పరిష్కరించకుండా రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేస్తే చమ్మ చింత రైతులకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.దీనికి సంబంధించి ఆర్ఎస్ డిటీ శివ మాట్లాడుతూ 1975 తర్వాత మండలంలో ఉన్న కొన్ని గ్రామాలు 1/70 ప్రకారం షెడ్యూల్ గ్రామాలు కింద నమోదు కావడం జరిగిందని, చమ్మ చింత గ్రామానికి సంబంధించి పూర్తిగా నాన్ ట్రైబల్స్ ఉన్నప్పటికీ ఈ గ్రామాన్ని షెడ్యూల్ విలేజ్ గా డిక్లేర్ చేయడం జరిగిందని అన్నారు.షెడ్యూల్ విలేజ్ గా డిక్లరైన ఏ గ్రామాన్ని నాన్ ట్రైబల్స్ కు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలు గానీ,ఏ విధమైన మార్పులు గాని ప్రస్తుతానికి చేయటం లేదని వివరణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలగడ కొండబాబు, ఉప సర్పంచ్ దివాణం, మండల సర్వేయర్,గ్రామ రెవెన్యూ సర్వేర్లు,రెవెన్యూ సిబ్బంది,మాజీ ఎంపీటీసీ కాసేపు నూకరాజు రాజు,టిడిపి సీనియర్ నాయకులు అప్పన విజయభాస్కర్,అప్పన సత్యనారాయణ,డైరెక్టర్ చిక్కాల సత్తిబాబు,అప్పన దొరబాబు తదితరులు పాల్గొన్నారు.





## అన్నా క్యాంటీన్ నిర్మాణానికి స్థలపరిశీలన చేసిన ఎమ్మెల్యే..



**కురుపాం:పెన్ పవర్, జనవరి -6:**రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కడుపు నింపేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర విప్ ,కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.
కురుపాం లో అందరికీ అందుబాటులో ఉండే స్థలాన్ని అన్నా క్యాంటీన్ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర విప్ ,ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి ఎంపీడీవో ఉమామహేశ్వరి , తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ తో కలసి స్థల పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంకి సంబంధించిన ఖాళీ స్థలం గతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు కేటాయించిన దానిలో ఐదు సెంట్లు కేటాయింపు చేయాలని తహశీల్దార్ రమణమ్మ కు ఫోన్ లో కోరారు. మండల పరిషత్ నుంచి ఆమోదించడానికి జడ్పీ సిఈఓ తో సంభాషించారు. స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం జరుగుతాయని అన్నారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటు అయితే వివిధ గిరిజన ప్రాంతాల్లో నుంచి పనులు పై వచ్చే గిరిజనులు కు కేవలం ఐదు రూపాయలు కే రుచికరమైన భోజనం లభిస్తుందని ,ఎవరూ ఆకలి తో మద్యాహ్నం ఉండాల్సిన పనే ఉండదన్నారు. ఈఓఆర్డీ రమేష్ బాబు ,తెదేపా ,చందక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం మోడల్ .





**గుమ్మలక్ష్మీపురం , పెన్ పవర్, జనవరి 06** , గుమ్మలక్ష్మీపురం మండలం (ఆర్.వై,ఎస్.ఎస్.) రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో దుడ్డుఖల్లు పంచాయితీ బెల్లిడి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఏటీఎం మోడల్ పద్ధతిలో బీజామృతం తో నారు శుద్ధి, విత్తనశుద్ధి చేసి 30 రకాల విత్తనాలు నార్లు నాటటం జరిగింది.
ఈ కార్యక్రమంలో సంస్థ దుడ్డుఖల్లు క్లస్టర్ ఎల్ వన్ ఎం. సీతారాం, ఎల్ టు ఎన్. గౌరీ శంకర్, ఐ సి ఆర్ పి ఎం. కృష్ణారావు, ఎఫ్ ఎస్ బి. సురేష్ మరియు రైతులు దొరమ్మ, ఎం.కమలమ్మ, టి.లలిత, ఎం. శారద తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేయాలి

-రాజన సూర్యచంద్ర



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 06) :**
భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 8న ఉమ్మడి విశాఖ జిల్లాలో పర్యటన చేయనున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీరసూర్యచంద్ర తెలిపారు. సోమవారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 8న వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేయనున్నారన్నారని, ఈ కార్యక్రమాలను నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ కోవా నారాయణరావు, ఉమ్మడి జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి నమ్మి రమణరాజు ప్రోగాం కమిటీ నాయకుల పినపోతుల నాగు, గొలుగొండ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, రమణ, ప్రసాద్, మాకవరపాలెం నాయకులు రాజు, కర్రి సురేష్, రమణ, కర్రి సురేష్ తదితరులు పాల్గన్నారు.

# సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్...

**విశాఖపట్టణం, జనవరి 6, పెన్ పవర్:** మూడు పార్టీల ముఖ్యనేతలు. మరోసారి ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారు. ఆరు నెలల కింద ఎన్నికలప్పుడు విజయవాడలో రోడ్ షో చేసిన ఆ నేతలు..ఇప్పుడు మళ్లీ సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్‌లో ఆకట్టుకోబోతున్నారు. ఆ అద్భుత సన్నివేశం కోసం మూడు పార్టీల నేతల క్యాడర్ వెయిట్ చేస్తున్నారు. మరోసారి ముగ్గురు అగ్రనేతలు ఒకే వేదిక మీద కనిపించబోతున్నారు. ఒకే ఫ్రేమ్‌లో వాళ్ల అభిమానుల్లో, పార్టీ శ్రేణుల్లో ఆనందం నింపబోతున్నారు. ఇంతకీ ఆ ముగ్గురు ఎవరంటే ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఈ ముగ్గురు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం సమ్‌థింగ్ స్పెషలే. ముఖ్యంగా ఏపీ ఎన్నికల సమయంలో పవన్, మోదీ డిస్కషన్.. వీడియోస్, ఫొటోస్ ఎంతగా వైరల్‌గా మారాయో తెలియంది కాదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కలిసి రోడ్ షో చేసిన ఈ ముగ్గురు నేతలు..ఇప్పుడు మరోసారి ఒకే డయాస్ మీద అట్రాక్ట్ చేయబోతున్నారు. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారైంది. షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపన కోసం వస్తున్న ప్రధాని మోదీ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌తో కలసి రోడ్‌షో చేయబోతున్నారు. అయితే ఏపీ ఎలక్షన్స్‌కు ముందు ఈ ముగ్గురు లీడర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అందులో పబ్లిక్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో కూటమి బంపర్ విక్టరీ సాధించింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా ఏపీకి వచ్చిన ప్రధాని..ఆ తర్వాత ఈ ఏడాదిలో మొదటిసారి విశాఖకు రానున్నారు. భారీ విజయం దక్కించుకున్న కూటమి నేతలు చేయబోయే ర్యాలీపై ఇప్పుడు క్యాడర్‌లో ఎంతో ఆసక్తి ఏర్పడింది. అందుకు తగ్గట్లుగానే జనవరి 8న నిర్వహించే మోదీ, బాబు, పవన్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. విజయోత్సవ ర్యాలీలాగా జరిపేలా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధాని 8న మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు చేరుకుంటారు. ఔఖఅ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుతో పాటు రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆర్నెళ్ల పాలనలో సాధించిన విజయాలపై వివరించేందుకు రెడీ అవుతున్నారు కూటమి నేతలు. సభకు లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఆశీల్‌మెట్టలో గల సంపత్ వినాయక్ ఆలయం నుంచి సభా ప్రాంగణం వరకూ ఓపెన్‌టాప్ వాహనంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ రోడ్‌షోలో పాల్గొంటారు. ప్రధాని టూర్‌ను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది ఏపీ సర్కార్. ముగ్గురు మంత్రులతో పర్యవేక్షణ కమిటీని నియమించింది రాష్ట్ర ప్రభుత్వం. జన సమీకరణ బాధ్యతను స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలకు అప్పగించారు. అయితే రోడ్ షోలో ముగ్గురు నేతలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతుండటంతో..కూటమి పార్టీల క్యాడర్‌లో జోష్ కనిపిస్తోంది. అటు బీజేపీ క్యాడర్, లీడర్లు కూడా మోదీ టూర్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అటు పవన్ ఫ్యాన్స్ కూడా తమ నేత రాక కోసం వెయిట్ చేస్తున్నారు. కూటమి రథసారథిగా చంద్రబాబు ఇచ్చే స్పీచ్‌పై వైజాగ్ ప్రజల్లోకి ఆసక్తికర చర్చ జరుగుతోంది. అటు ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని.. స్టీల్ ప్లాంట్‌పై ఏదైనా ప్రకటన చేస్తారని భావిస్తున్నారు ప్రజలు. చూడాలి మరి మోదీ టూర్‌ను కూటమి నేతలు రేంజ్‌లో సక్సెస్ చేయబోతున్నారో.

పిన్ టూ పిన్ ప్రోగ్రామ్ ఇదే

ఏపీలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈనెల 8న విశాఖ రానున్నారు. ఏపీ సీఎం గా చంద్రబాబు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. అటు తరువాత ఏపీకి రావడం ఇదే తొలిసారి. ఏపీలో ప్రధాని పర్యటనకు సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారు అయ్యింది. లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించి శంకుస్థాపనలు చేయనున్నారు మోదీ. అలాగే నగరంలో రోడ్ షో కూడా ప్లాన్ చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జరగనుంది. ఏపీకి సంబంధించి ప్రధాని మోదీ కీలక ప్రకటనలు చేస్తారని అంచనాలు ఉన్నాయి. సాయంత్రం 4:15 గంటలకు విశాఖలోని ఐఎన్ఎస్ డేగాలో దిగుతారు. ఈ సందర్భంగా ప్రధానికి రాష్ట్ర గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర ప్రముఖులు స్వాగతం పలుకుతారు. ఈ సందర్భంగా నేవీ నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరిస్తారు. అటు తరువాత అక్కడ నుంచి రోడ్ షో బహిరంగ సభ వేదికకు చేరుకోనున్నారు ప్రధాని మోదీ. ప్రధాని పర్యటనకు సంబంధించి ఇన్చార్జిగా మంత్రి నారా లోకేష్ వ్యవహరించనున్నారు. నగరంలోని ప్రధాన జంక్షన్ లను కలుపుతూ మోడీ పర్యటన కొనసాగనుంది. తాటి చెట్ల పాలెం జంక్షన్, సంపత్ వినాయక్ గుడి, దత్త ఐలాండ్ మీదుగా.. ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురుగా ఉన్న వెంకటాద్రి వంటిల్లు వరకు.. రోడ్డు షోలో పాల్గొంటారు ప్రధాని మోదీ. ఓపెన్ టాప్ వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ సాగుతారు. త్రీ టౌన్ జంక్షన్ మీదుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానానికి చేరుకుంటారు. కాగా ఈ రోడ్డు షోకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఓపెన్ టాప్ వాహనంపై ప్రధాని మోదీ తో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సైతం పాల్గొనే అవకాశం ఉంది. సాయంత్రం 5:30 నుంచి 6:30 గంటల వరకు ప్రధాని సభా ప్రాంగణంలోనే ఉంటారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. సాయంత్రం 6:30 గంటలకు సభ ముగిసిన తరువాత రోడ్డు మార్గాన ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. కాగా ఇది పూర్తి అధికారిక పర్యటన. రాజకీయ ప్రసంగాలు ఉండవని తెలుస్తోంది. ప్రధాని పర్యటన వేళ ఏపీకి సంబంధించి చాలా రకాల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ సానుకూలత వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇప్పటికే అమరావతి తో పాటు పోలవరం అంశాల్లో కేంద్రం సాయం ప్రకటించింది. అయితే పెండింగ్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. ముఖ్యంగా విశాఖ స్టీల్ అంశం పెండింగ్లో ఉంది. దీనిపై ప్రధాని మోదీ స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. అందుకే ప్రధాని పర్యటనపై అంత ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఎర్రచందనం స్మగ్లింగ్ కట్టడి ఎలా...

**తిరుపతి, జనవరి 6, పెన్ పవర్:** ఎర్రచందనం.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, అరుదైన చెట్టు. శేషాచలం కొండల్లోనే దొరికే గ్రేడ్ 1 ఎర్రచందనం దుంగలు దేశమంతా ఎలా చక్కర్లు కొడుతున్నాయో జస్ట్ గత నెల రోజుల రిపోర్ట్ చూస్తే అర్థమవుతుంది. అయితే ఇదంతా దొరికిన దుంగల సంగతే. మరి ఎవరికీ దొరక్కుండా చేరాల్సిన చోటికి సాఫీగా చేరుతున్న రెడ్ శాండిల్ పరిస్థితి ఏంటి? ఇది లెక్కలకు అందట్లేదు. సిండికేట్ ముఠాలు బయట చేస్తున్న ప్రచారం ఏంటంటే.. రెడ్ శాండిల్ కు గట్టిగా డిమాండ్ ఉన్న చైనా, జపాన్ లో ఆర్థిక పరిస్థితులు బాగోలేవని, అందుకే డిమాండ్ తగ్గిందంటున్నారు. అక్కడి డీలర్లు భారీ రేటు పెట్టి కొనేందుకు ఇష్టం చూపట్లేదంటున్నారు. ఎర్రగా నిగనిగలాడుతూ కనిపించే ఈ రెడ్ శాండిల్ వుడ్ శేషాచలం కొండల్లో వెరీ వెరీ స్పెషల్. పుష్ప సినిమా వచ్చాక ఈ చెట్టు చుట్టూ సీన్ మరింతగా పెరిగింది. అసలు మ్యాటర్ ఏంటంటే.. చైనా, జపాన్ లో ఎర్రచందనానికి డిమాండ్ తగ్గిందన్న ప్రచారం చేస్తూనే.. ఇంకోవైపు అక్రమంగా తరలిస్తూనే ఉన్నారు. అటు ప్రభుత్వ డిపోల్లో నిల్వలు మాత్రం అలాగే పేరుకుపోతున్నాయి. తిరుమల శ్రీనివాసుడి కొండపై నుంచే ఎర్రచందనం స్మగ్లింగ్ ఎలా జరుగుతుందో చూస్తున్నారుగా.. ఇది నిన్నటికి నిన్న జరిగిన ఘటన. పక్కా ఇన్ఫర్మేషన్ తో పట్టుకున్న పరిస్థితి. ఇన్ఫర్మేషన్ రాకపోతే.. నిగనిగలాడుతూ కనిపిస్తున్న ఈ ఎర్రబంగారం బండి కొండ దిగేదే. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో వెళ్లిపోయేదే. పారిపోయేందుకు ప్రయత్నించిన డ్రైవర్ ను చాకచక్యంగా పట్టుకున్నారు. సో ఈ ఘటన చెబుతున్నదేంటంటే.. రెడ్ శాండిల్ స్మగ్లింగ్ నాన్ స్టాప్ గా జరుగుతోందనడానికి జస్ట్ ఎగ్జాంపుల్ మాత్రమే. అడవి అంటేనే తెరిచిన ఖజానా మాదిరి. ఎవరు ఎటు నుంచైనా రావొచ్చు.. ఎవరు ఎటు నుంచైనా వెళ్లొచ్చు. ఏదైనా తేవొచ్చు.. ఏదైనా కొల్లగొట్టొచ్చు. అయితే ఈ సీన్ లో మాత్రం ఏకంగా తిరుమల శ్రీనివాసుడి కొండ నుంచే ఎర్రచందనం దింపుతున్నారంటే సిండికేట్ స్కెచ్ మామూలుగా లేదుగా. ఇక్కడి నుంచే ఇలా ఉంటే.. శేషాచలం కొండల చుట్టూ పరిస్థితి ఏమిటి? చెక్ పోస్టులకు చెక్ పెడుతూ ఎర్రచందనం దొంగల ముఠా ఎలా దుంగల్ని కొండలు దాటిస్తుందో అర్థం చేసుకోవచ్చు. డిమాండ్ లేనప్పుడు స్మగ్లింగ్ ఎందుకు జరుగుతోంది? ఎందుకు రిస్క్ తీసుకుని తరలించుకెళ్తున్నారు? ఎక్కడ దాస్తున్నారు? ఏం చేస్తున్నారు? డిమాండ్ పెరిగినప్పుడు బయటకు తీసేందుకు నిల్వ చేసుకుంటున్నారా? ఇవన్నీ ఇప్పుడు డీకోడ్ చేయాల్సిన అంశాలు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక రెడ్ శాండిల్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతోంది. రెడ్‌శాండల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ మళ్లీ యాక్టివేట్ అయింది. పక్కాగా తిరుగుతూ కూపీ లాగుతున్నారు. అఫీషియల్ గా వేలంలో రెడ్ శాండిల్ వుడ్ కొని సప్లై చేస్తే సవాలక్ష ట్యాక్సులు, పర్మిషన్లు తీసుకోవాలి. ఇందులో లాస్ ఉంటుంది. రెడ్ శాండిల్ డీలర్ అని నలుగురికీ తెలుస్తుంది. ముమ్మందు స్మగ్లింగ్ కు ఛాన్స్ ఉండదు. అదే గుట్టుచప్పుడు కాకుండా అమ్మేస్తే డబ్బంతా కింగ్ పిన్ లకే చేరుతుంది. ఇదే ఫార్ములాను సిండికేట్ నమ్ముకుందా అంటే అవునన్న సమాధానమే వస్తోంది. ఎక్కడ అమ్మాలో అక్కడే అమ్ముకుంటున్నారన్న డౌట్లు పెరుగుతున్నాయి. రెడ్ శాండిల్ ముఖ్యంగా ఔషధాల్లో, సౌందర్య ఉత్పత్తుల్లో, డెకొరేషన్ పర్పస్, ఫర్నీచర్, గిఫ్ట్స్ తయారీలో వాడుతారు. చైనా, జపాన్, థాయ్ లాండ్, మలేషియా, దుబాయ్ వంటి చోట్ల లగ్జరీతో పాటు ఎర్రచందనం ఓ అవసరం కూడా. అందుకే అంత డిమాండ్. నిజానికి ఎర్రచందనం ఎక్కువ రోజులు నిల్వ చేయడానికి ఉండదు. క్వాలిటీ తగ్గుతుంటుంది. అందుకనే ముఠాలు తొందరపడుతున్నట్లుగా డౌట్లు పెరుగుతున్నాయి. నిజానికి గత ఐదేళ్లు ఎర్రచందనం స్మగ్లింగ్ అడ్డుకోవడానికి ఏర్పాటైన వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్న వాదన వినిపిస్తోంది. రెడ్‌శాండల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ కు ఇప్పుడిప్పుడే మళ్లీ ఫుల్ రైట్స్ ఇస్తున్నారు. గతంలో అటవీశాఖ ఫాలో అయిన వ్యూహాలు, ఏర్పాటు చేసిన వ్యవస్థలన్నీ పక్కకు పోయాయి. సీసీ కెమెరాల సిస్టమ్ కూడా పక్కన పెట్టేశారు. ఫారెస్ట్ చెక్ పోస్టుల దగ్గర సీసీ కెమెరాలు మాయమయ్యాయి. తనిఖీ కేంద్రాల్లో వాహనాల స్కానర్ల జాడ లేకుండా పోయింది. అడవుల చుట్టూ తవ్విన కందకాలు కూడా ఖతమయ్యాయి. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన వాచ్ టవర్ల అడ్రస్ లేకుండా పోయాయి. బేస్ క్యాంపుల్ని మూసేశారు. సో ఇప్పుడు వీటిని మళ్లీ యాక్టివేట్ చేసే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదట ఎర్రచందనం స్మగ్లింగ్ కు అడ్డుకట్ట వేసేలా ప్రయత్నాల్ని ముమ్మరం చేసిందిఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల పరిధిలో శేషాచలం కొండలు దాదాపు 5.5 లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్నాయి. శేషాచలం, వెలుగొండల్లో మాత్రమే ఎర్రచందనం ఎక్కువగా పెరుగుతుంది. అందులోనూ శేషాచలం కొండల్లో పెరిగే ఎర్రచందనానికే ఎక్కువ రంగు, పవర్ ఉండడంతో ఇంటర్నేషనల్ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. అందుకే రకరకాల రూపాల్లో స్మగ్లింగ్ జరుగుతుంటుంది. ఇది 7 దశల్లో జరుగుతుంది. ఫస్ట్ ఉడ్ కట్టర్, తర్వాత మేస్త్రీ, ఆ తర్వాత పైలట్, నెక్ట్ ట్రాన్స్‌పోర్టర్, గోడౌన్ కీపర్, ఎక్స్ పోర్టర్, చివరగా ఇంటర్నేషనల్ స్మగ్లర్స్ ఇలా దశల వారీగా రెడ్ శాండిల్ వుడ్ తరలుతుంది. ఇదంతా చాలా సీక్రెట్ గా నడుస్తుంటుంది. ఎవరికీ ఎవరితోనూ సంబంధాలు ఉండవు. ఒకరికొకరు తెలియరు. అలా డీల్ చేస్తారు. పైగా పోలీసులు, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బందిని కన్ఫ్యూజ్ చేసేందుకు కొంత ఎర్రచందనం దొరికేలా చూసుకుంటారు. వారిని అక్కడే ఆగిపోయేలా చేస్తారు. ఫైనల్ గా ఏపీ బార్డర్ దాటిస్తారు. ప్రభుత్వ గోడౌన్లలో ఎర్రచందనం దుంగలు మూలుగుతున్నాయి. ప్రస్తుతం 7 వేల టన్నుల సరుకు రెడీగా ఉంది. పట్టుబడ్డ ఎర్ర చందనాన్ని వేలం ద్వారా అమ్మి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు వరంగా మార్చాలని ప్రభుత్వం భావించింది. 2014 నుంచి ఆ దిశగా ప్రయత్నాలు చేసింది. 2018 సెప్టెంబరులో అత్యధికంగా 5 వేల టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించి భారీగానే ఆదాయాన్ని సమకూర్చుకుంది. 2020లో మాత్రం 300 టన్నులు, ఆ తర్వాత మూడేళ్లలో 450 టన్నులు మాత్రమే అధికారికంగా అమ్మారు. ఓవైపు ప్రభుత్వ డిపోల్లో ఉన్న సరుకు ఉన్నట్లుగానే ఉంటే స్మగ్లర్లు మాత్రం కోట్లు గడిస్తున్నారు. ఈ లాజిక్ ఎక్కడ మిస్ అవుతోందో ఇప్పుడు చూద్దాం. ప్రస్తుతం తమిళనాడు, కటికెనహల్లి స్మగర్లు మాత్రమే ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్నారంటున్నారు. ఎపిలోని టాప్ టెన్ స్మగ్లర్లు దందాకు దూరమయ్యారన్న టాక్ కూడా వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ తమ దగ్గర 7 వేల టన్నులు స్టాకుంది.. టన్ను 50 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ ఎవరూ ముందుకు రావడంలేదని అంటోంది. ప్రతి ఏటా 2 వేల టన్నులకు పైగా ఎర్రచందనం చెన్నై, ముంబై, కోల్ కతా, ట్యూటికోరన్ రేవుల మీదుగా నేపాల్, టిబెట్ లకు, అక్కడి నుంచి చైనా ఇతర దేశాలకు రవాణా అవుతోంది. ఉపాధి లేక ఖాళీగా ఉన్న వారిని కూలీలుగా నియమించుకుని ఎర్రచందనం అక్రమ రవాణాను ఒక వ్యాపారంగా నిర్వహించడం మొదలు పెట్టి వేల కోట్లు సంపాదించారు. లారీ క్లీనర్లుగా జీవితం ప్రారంభించిన వారు స్మగ్లర్లుగా మారి వందల కోట్లు సంపాదించారు. ఇక తమిళనాడులో అయితే స్మగ్గర్లు దుబాయి కేంద్రంగా పనిచేస్తారంటారు. గత పదేళ్లలో లక్ష కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం అక్రమ రవాణా జరిగిందన్న లెక్కలున్నాయి. 2014 నుంచి 19 మధ్యం కాలంలో ఎర్రచందనం అక్రమ రవాణాపై నాటి టీడీపీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది. 20మంది ఎన్ కౌంటర్ కూడా అయ్యారు. క్షేత్ర స్థాయి నుంచి కింగ్ పిన్ ల వరకు ఆరా తీసింది. టాప్ టెన్ స్మగర్ల లిస్టు తయారు చేసింది. వారి అస్తుల వివరాలను ఈడీ వరకు తీసుకెళ్లింది. దేశ విదేశాలలో ఉన్న స్మగర్ల లిస్టునుబయటపెట్టింది.



అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టించింది. మరో వైపు తమిళ కూలీలకు కౌన్సిలింగ్ ఇచ్చింది. దేశంలో ఎర్రచందనం ఎక్కడ పట్టుబడ్డా అది ఏపీకే వచ్చేలా చర్యలు చేపట్టింది. పొలిటికల్ గా ఎవరు ఈ దందాకు సపోర్ట్ ఇస్తున్నారో గుర్తించారు. కానీ గత ఐదేళ్లలో మాత్రం సీన్ మొత్తం రివర్స్ గా మారింది. అందుకే ఎర్రచందనం స్మగ్లింగ్ మళ్లీ పెరిగింది. తాజాగా ఎపి స్మగర్ల కంటే తమిళ స్మగర్లతో పాటు పీలేరు, రాయచోటి ప్రాంతానికి వారే ఎక్కువగా అక్రమ దందాలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎర్రచందనం వేలంలో చైనాకు చెందిన 10-15 మంది వ్యాపారులు పాల్గొంటుంటారు. అటవీశాఖ టన్ను ధర 70 లక్షలుగా నిర్ణయించింది. కానీ ఎక్కువ మంది 50 లక్షలకు మించి బిడ్లు వేయలేదు. టెండర్ రేటుకు బిడ్లు వేసిన ఒకరిద్దరు వ్యాపారులు కొనుగోలు చేసిన సరుకు కూడా 30 టన్నులు మించలేదు. 2022లో 500 టన్నులు వేలం వేయగా.. ఇంకా 4,900 టన్నులు మిగిలి ఉంది. అందులో 2023లో లాట్‌ల వారీగా 400-500 టన్నుల చొప్పున రెండు సార్లు ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచారు. కానీ టెండర్ రేటు కన్నా తక్కువ కోట్ చేస్తూ బిడ్లు వచ్చాయి. అత్యధికంగా 2016-19 మధ్య టన్ను ధర 70-75 లక్షలు పెట్టి వేలంలో వ్యాపారులు కొనుక్కున్నారు. చైనా, జపాన్, మలేషియా, సింగపూర్, అరబ్ దేశాల్లో లగ్జరీ వస్తువులు కొనడం తగ్గిందంటున్నారు. ఆయా దేశాల్లో విలాసవంతమైన భవన నిర్మాణాలు, ఖరీదైన ఫర్నిచర్ వినియోగం తగ్గడంతో ఎర్రచందనానికి డిమాండ్ తగ్గిందంటున్నారు. కాస్త ధర తగ్గించి అమ్మాలని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఏపీలో కొనుగోలు చేసే ఎర్రచందనాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అన్ని అనుమతులు తీసుకుని, తిరుపతి గోడౌన్ నుంచి విశాఖ పోర్టుకు తరలించి, అక్కడి నుంచి షిప్‌లో చైనాకు తరలిస్తుంటారు. దీనికి రవాణా ఖర్చులు కూడా పెరగడంతో డిమాండ్ లేనప్పుడు ఎక్కువ ధరకు కొనుగోలు చేయడం ఎందుకని వ్యాపారులు వెనుకాడుతున్నట్లు తెలిసింది. దీంతో అటవీశాఖ సెంట్రల్ స్టోర్స్ లో సూమారు 7వేల టన్నులకు పైగా ఎర్ర చందనం దుంగలు నిల్వలున్నాయి. ఇక్కడి ఎర్రచందనం కొనేకంటే తమ దగ్గరే పెంచుకుంటే ఖర్చులు చాలా కలిసి వస్తాయి కదా అని చైనా, జపాన్ వంటి దేశాల్లో వ్యాపారులు అనుకున్నారు. ఇక్కడి నుంచి మొక్కలు తీసుకెళ్లి పెంచే యత్నం చేశారు. కానీ వర్కవుట్ కాలేదు. అంతే కాదు మొక్కలు చాలా లేట్ అవుతున్నాయని టిష్యూ కల్చర్ ద్వారా వీటిని పెంచడానికి ప్రయత్నించారు. అదీ కుదరలేదు. పైగా ఇలా పెంచిన మొక్కల్లో ఔషధ గుణాలు తక్కువగా కనిపించాయి. ఎర్రచందనంలో ఎరుపు లేకుండా పోయింది. కర్ర కూడా బలహీనంగా ఉండడంతో వర్కవుట్ కాలేదు. అదే శేషాచలం కొండల్లో యురేనియం, ఐరన్, గ్రాఫైట్, కాల్షియం లాంటివి వివిధ నిష్పత్తుల్లో ఉన్నాయి. ఈ మొక్కకి ఈ కాంబినేషన్ అనుకూలమైంది. అందుకే శేషాచలం కొండల్లో ఈ చెట్లు బాగా పెరుగుతున్నాయి. మంచి చేవతో ఉంటాయి. సో ప్రస్తుతం ఇంటర్నేషనల్ గా జరుగుతున్న స్మగ్లింగ్, దొరుకుతున్న దుంగలు చూస్తుంటే.. ఎర్రచందనానికి డిమాండ్ తగ్గలేదు కానీ, ప్రభుత్వ డిపోల్లో ఉన్న వాటికే డిమాండ్ తగ్గిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. చైనా, జపాన్‌లో వంటింట్లో వాడే పాత్రలు, గిన్నెలు కూడా ఎర్రచందనంతో చేసినవి వాడుతుంటారు. సంగీత వాయిద్యాలు తయారు చేసి పెళ్లిళ్ల లో బహుమతిగా ఇస్తుంటారు. కాస్మెటిక్స్, ఫేస్ క్రీమ్స్ లాంటి వాటిలో వీటిని వాడుతారు. అల్సర్ ను తగ్గించే గుణం, కిడ్నీ సమస్యలు, రక్తాన్నిశుద్ధి చేయడం వంటి లక్షణాలు ఎర్ర చందనంలో ఉంటాయంటున్నారు. రెడ్ శ్యాండిల్ తో చేసిన ఫర్నిచర్, నేమ్ ప్లేట్స్ గా పెట్టుకుంటే మంచి జరుగుతుందని నమ్ముతుంటారు. అందుకే ఇంత డిమాండ్ ఉంటుంది. కింగ్ పిన్ ల స్కెచ్ ల మధ్య.. ప్రభుత్వ గోడౌన్ లో ఉన్న సరుకు ఎక్కువ రేటుకు అమ్ముడుపోతుందా.. లేదా అన్నది కీలకంగా మారింది.

# గ్రామాల్లో పగలు, ప్రతీకార రాజకీయాలు

**కాకినాడ, జనవరి 6, పెన్ పవర్:** రాజకీయాలకు అర్థం మారిపోయింది. ఇప్పుడంతా వ్యక్తిగత స్వార్థం పనిచేస్తోంది. నేతలు తమ స్వప్రయోజనాల కోసం పార్టీలను మార్చేస్తున్నారు. ఇటువంటి సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ ఆధిపత్యం పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఏపీలో రాజకీయ పగ, ప్రతీకారాలు కొనసాగుతున్నాయి. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రత్యర్థులను దారుణంగా భయపెట్టారు. భయాందోళనకు గురి చేశారు. స్థానిక సంస్థలను సైతం ఏకపక్షంగా కైవసం చేసుకున్నారు. అయితే కాలం ఒకేలా ఉండదు. వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడింది. ప్రతిపక్షాలు కూటమికట్టాయి. ఘనవిజయం సాధించాయి. అయితే వైసీపీకి ఓటమి ఎదురు కావడంతో ఆ పార్టీకి చెందిన నేతలు గుడ్ బై చెబుతున్నారు. కూటమి పార్టీల్లో చేరుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా వైసీపీ హవా నడుస్తోంది. దానికి కారణం స్థానిక సంస్థలు వారి చేతుల్లోనే ఉండడం. సాధారణంగా పెద్ద నేతలు పార్టీలు మారుతుంటారు. వారు వెళ్లిపోయినంత సులువుగా కిందిస్థాయిలో ఉన్న నేతలు మాత్రం.. పార్టీలు మార్చేందుకు ఇష్టపడరు. వారు ఆరు నూరైనా.. నూరు ఆరైనా సొంత పార్టీలోనే కొనసాగేందుకు ఇష్టపడతారు. పెద్ద పెద్ద నాయకులు.. వందల కోట్ల రూపాయలు లబ్ధి పొందిన వారు సైతం రాత్రికి రాత్రే పార్టీ మార్చేస్తున్నారు. కానీ దిగువ స్థాయిలో మాత్రం ఇంకా మొండి పట్టుదల కొనసాగుతోంది. ఈ క్రమంలో పగలు, ప్రతీకార రాజకీయాలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని ఉప్పు మిల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఏడు కుటుంబాలను గ్రామ పెద్దలు వెలివేశారు. గ్రామస్తులు వారికి ఎలాంటి సహకారం అందించకూడదని.. వారి శుభకార్యాలకు పిలిచిన వెళ్ళకూడదని ఆదేశాలు ఇచ్చారు. దీంతో వీరంతా గ్రామం వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. వైసీపీ ప్రభావం ఎక్కువగా ఉండే గ్రామం కావడంతో గ్రామ పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. బాధిత కుటుంబాలు కాకినాడ కలెక్టరేట్లో ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చిందిఈ ఘటనపై కాకినాడ కలెక్టర్ స్పందించారు. క్షేత్రస్థాయిలో అధికారులను గ్రామానికి పంపించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇది ఇలా ఉంటే అధికార పార్టీకి మద్దతుగా ఉన్న కుటుంబాలను ఎలా బహిష్కరించారని అంశం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. దీని వెనుక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? తెర వెనుక ఏం జరిగిందనేది ఆరా తీస్తున్నారు అధికారులు. పెద్ద పెద్ద నాయకులే పార్టీ మారిపోతున్న ఈ పరిస్థితుల్లో.. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వివక్ష, వెలివేసే రుగ్మత కొనసాగుతుండడం విచారకరం.

# సంక్రాంతికి సిద్ధమౌతున్న బరులు



**ఏలూరు, జనవరి 6, పెన్ పవర్:** సంక్రాంతి అంటే ఆంధ్రప్రదేశ్ లో కోడిపందేలు గుర్తుకు వస్తాయి. ఏపీలో సంక్రాంతి అంటే కోడి పందేలు లేకుండా జరగవు. అప్పుడే పందెం కోళ్లు రెడీ అయిపోయాయి. బరులు కూడా సిద్ధమవుతున్నాయి. గ్రామ స్థాయిలో ఉన్న నేతల నుంచి ఎమ్మెల్యేల వరకూ సొంత బరులను ఏర్పాటు చేసుకుని కోడిపందేలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. సంక్రాంతి అంటేనే ఆంధ్రప్రదేశ్ లో పెద్ద పండగ. మూడు రోజుల పాటు జరిగే ఈ పండగలో అనేక విశిష్టతలున్నప్పటికీ సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా గుర్తుకొచ్చేది కోడి పందేలు. పందె కోళ్లు కాలు దువ్వుతుంటే మీసం మీద మెలేసిన చేయి దించకుండా ఎన్నికల్లో గెలిచినట్లే ఫీలవుతారు చాలా మంది. కోడి పందేలు లేకుండా పండగ లేదు. పండగ అంటేనే కోడి పందేలు అనే రకంగా మారింది. కోడిపందేలకు ఉభయ గోదావరి జిల్లాల ప్రసిద్ధి. ప్రత్యేకంగా ఇందుకోసం బరులను తయారు చేస్తారు. ఎలా ఉంటాయంటే.. ఖరీదైన కార్లు.. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ ఈ కోడిపందేలకు హాజరవుతారు. కేవలం ఏపీ నుంచి మాత్రమే కాదు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో ఉన్న వారితో పాటు విదేశాల్లో ఉన్న తెలుగు వాళ్లు సయితం కోడిపందేలు చూసేందుకు తరలి వస్తారు. కోడిపందేలు చూడకపోతే పండగ సక్రమంగా జరగనట్టేనని భావిస్తారు. అందుకే సంక్రాంతి పండగ వేళ జరుగుతున్న కోడి పందేల కోసం వేల సంఖ్యలో జనం ఎదురు చూస్తుంటారు. కోడి పందేల కోసం ఏడాదంతా కోడి పుంజులను బరిలోకి దింపేందుకు సన్నద్ధం చేస్తుంటారు. వాటికి బలిష్టమైన ఆహారం ఇవ్వడంతో పాటు వివిధ రకాల ఎక్సర్‌సైజులు కూడా చేయిస్తారు. స్విమ్మింగ్ కూడా చేయిస్తారు. పందెం కోళ్లను సిద్ధం చేయడానికి ప్రత్యేకంగా కొందరిని నియమించుకుంటారు. వేల రూపాయలు జీతాలిచ్చి వీరిని అందుకోసమే వినియోగిస్తారు.. ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలలో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. కేవలం డబ్బులే కాదు... గెలిచి వచ్చిన కోడిని ఊరేగింపుగా తీసుకెళ్లి తన ఇంట్లో మనిషిగా చూసుకుంటారు. అలాంటి కోడిపందేల కోసం ఇప్పుడే అంతా సిద్ధమయింది. పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తారు. అధికార పార్టీ నేతలు బరులను ఏర్పాటు చేయడంలో ముందుంటారు. పార్టీకి చెందిన అభిమానులు, కార్యకర్తలు ఆ బరుల వద్దకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే ఈ పందేలను చూసేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి మంత్రులు కూడా తరలి వస్తుంటారు. కోనసీమ కూడా కోడిపందేలకు ప్రసిద్ధి. ముందుగానే భీమవరం, నరసాపురం, రాజమండ్రి ప్రాంతాల్లో హోటల్ రూమ్ లుకూడా ముందుగానే బుక్ చేసుకుని సంక్రాంతికి వెళ్లేందుకు ఇప్పటి నుంచే ప్లాన్ చేసుకుంటున్నారు అనేక మంది. ఫ్లైట్ టిక్కెట్ లు కూడా ముందుగానే బుక్ అవుతున్నాయి. అక్కడ ఏ సౌకర్యాలున్నాయన్న దానిపై సోషల్ మీడియాలో ఇప్పటికే ప్రచారం మొదలయింది. ఫుడ్ దగ్గర నుంచి అన్ని రకాలుగా వినోదాలను బరుల దగ్గర సిద్ధం చేస్తున్నారు. దీంతో సంక్రాంతి పండగకు ఉభయ గోదావరి జిల్లాలకు వెళ్లే వారికి సులువుగా సమాచారం లభిస్తుంది. ఇప్పటికే భీమవరం, ఏలూరు వంటి నగరాల్లో ప్రధాన లాడ్జీలన్నీ ముందుగానే బుక్ అయిపోయాయి. పందెంరాయుళ్లు సంక్రాంతి మూడు రోజులు కోడిపందేలు చూస్తూ కాలక్షపం చేస్తుంటారు. పందేలు కాస్తుంటారు. కొందరు అక్కడ దొరికే పసందైన ఫుడ్ ను తింటారు. మద్యంకూడా అక్కడే అందుబాటులో ఉండటంతో ఇక ముక్కతో పాటు మందు కూడా సేవించి ఫుల్లు ఎంజాయ్ చేస్తారు. పోలీసులు ఎప్పటిలాగానే ఈసారి కూడా కోడిపందేలపై ఆంక్షలున్నాయని చెబుతున్నా బరులు మాత్రం సిద్ధమవుతున్నాయి. ఇక వాటిని చూసి రావడమే మిగిలింది.

# ద్రవిడ్ ఉన్నంత వరకు అంతా బాగానే ఉంది.. గౌతీ వచ్చిన తర్వాతే గేమ్ చేంజ్ అయింది: హర్భజన్ సింగ్

**గత ఆరు నెలల్లో టీమిండియా ఘోర వైఫల్యంపై మాజీ స్పిన్నర్ ఆవేదన**

**భారత్ 'సూపర్ స్టార్' సంస్కృతికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య**

**ఆటగాళ్ల ఖ్యాతి ఆధారంగా కాకుండా.. వారి ప్రదర్శన ఆధారంగా జట్టులో ఉండాలన్న భజ్జీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి భారత జట్టు కీలక సిరీస్‌లలో పరాభవం ఎదుర్కొంది. మొదట శ్రీలంకతో వన్డే సిరీస్ ఓటమి పాలైంది. ఆ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయింది. ఇప్పుడు బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో 1–3తో సిరీస్ కోల్పోయింది. అటు భారత జట్టులోని సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో సహా పలువురు కీలక ఆటగాళ్లు తమ అత్యుత్తమ ఆటను ఆడటంలో విఫలమయ్యారు. రాహుల్ ద్రవిడ్ ఉన్నంత వరకు అంతా బాగానే ఉంది... ఆయన పదవీకాలం ముగిసిన తర్వాత ఏమైందంటూ భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశ్నించాడు. "రాహుల్ ద్రవిడ్ ఉన్నంత వరకు అంతా బాగానే ఉంది. భారత్ ప్రపంచకప్ గెలిచింది. అయితే అకస్మాత్తుగా ఏం జరిగింది? గత ఆరు నెలల్లో మనం శ్రీలంక చేతిలో ఓడిపోయాం. న్యూజిలాండ్‌తో సిరీస్ వైట్‌వాష్ అయింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలో 3–1 తేడాతో సిరీస్ ఓటమి. అంతా పడిపోయినట్లు కనిపిస్తోంది" అని హర్భజన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ అన్నాడు."ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు అతిపెద్ద ప్రతికూలత సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల ప్రదర్శన. వారు జట్టు నుంచి నిష్క్రమించాలనే పిలుపులు తీవ్రమవుతున్నందున, భారత్ 'సూపర్ స్టార్' సంస్కృతికి ముగింపు పలకాల్సిన అవసరం ఉంది" అని హర్భజన్ వ్యాఖ్యానించాడు."ప్రతి ఆటగాడికి ఖ్యాతి ఉంటుంది. ఇలాగే చూసుకుంటూ పోతే కపిల్ దేవ్, అనిల్ కుంబ్లే... ఇలా టీమిండియాకు చాలా మంది మ్యాచ్ విన్నర్‌లు ఉన్నారు. బీసీసీఐ, సెలెక్టర్లు పట్టు సాధించాలి. సూపర్ స్టార్ వైఖరిని భారత్ వదిలివేయాలి" అని అతను చెప్పాడు. ఎంతో నైపుణ్యం కలిగిన అభిమన్యు ఈశ్వరన్, సర్ఫరాజ్ ఖాన్ వంటి రంజీ ఆటగాళ్లను ఆస్ట్రేలియాలో తమను తాము పరీక్షించుకునే అవకాశం ఇవ్వకపోవడం పట్ల కూడా మాజీ స్పిన్నర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. "అభిమన్యు ఈశ్వరన్‌ను టూర్‌కు తీసుకెళ్లారు. కానీ అతను ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతనికి అవకాశం ఇస్తే అతను భారత జట్టుకు కీలక ఆటగాడు అవుతాడు. సర్ఫరాజ్‌దీ అదే పరిస్థితి. మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు జట్టులో ఉండాలి. కేవలం ఖ్యాతి ఉన్న ఆటగాళ్లను ఎంపిక చేయకూడదు" అని హర్భజన్ పేర్కొన్నాడు.రోహిత్, కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడానికి సిద్ధంగా లేకపోయినా, సెలెక్టర్లు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని హర్భజన్ తెలిపాడు. "బంతి ఇప్పుడు సెలెక్టర్ల కోర్టులో ఉంది. వారు నిర్ణయించుకోవాలి" అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

# ధోనీ ఉన్నాడంటే జట్టులో నమ్మకం పెరుగుతుంది: పంత్

**అతడే నాకు మార్గదర్శి... ఆయనతో పోల్చుకోనని వెల్లడి**

**క్రికెటర్ గా ధోనీ నుంచి ఎన్నో నేర్చుకున్నానని చెప్పిన పంత్**

**భారత క్రికెట్ చరిత్రలో ధోనీ చిరస్థాయిగా నిలిచిపోతాడని ప్రశంసలు**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు మాజీ సారథి ఎంఎస్ ధోనీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడని క్రికెటర్ రిషభ్ పంత్ పేర్కొన్నాడు. ధోనీ ఉంటే జట్టులో ధైర్యం, నమ్మకం పెరుగుతాయని అన్నాడు. ఆయన స్థానాన్ని భర్తీ చేయడం చాలా కష్టమని, ధోనీ తనకు మార్గదర్శి అని చెప్పుకొచ్చాడు. క్రికెటర్ గా, వ్యక్తిగతంగా ధోనీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పంత్ చెప్పాడు.ధోనీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారని, భారత జట్టులోనూ ఆయనకు తనలాంటి అభిమానులు ఉన్నారని వివరించాడు. దేశానికి ఆయన ఓ హీరో అని ప్రశంసలు కురిపించాడు. వికెట్ కీపర్ గా, ఆటగాడిగా ఓర్పు అత్యంత కీలకమని ధోనీ తనకు సలహా ఇచ్చారని చెప్పాడు. మైదానంలో ధోనీ సలహాను ఆచరిస్తూ, వంద శాతం ప్రదర్శన ఇచ్చేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని పంత్ వివరించాడు. ధోనీ రికార్డులతో నన్ను నేను పోల్చుకోనని, ఇప్పట్లో ఆ రికార్డులను అధిగమించడం సాధ్యం కాదని పంత్ వివరించాడు.

**గణాంకాలలో ఎవరు ఎలా..**

ధోనీ.. టెస్టుల్లో 90 మ్యాచ్‌లు ఆడి 256 క్యాచ్‌లు, 38 స్టంపింగ్స్ చేశాడు. వన్డేల్లో 350 మ్యాచ్ లలో 321 క్యాచ్‌లు, 123 స్టంపౌట్‌లు, 98 టీ20లలో 57 క్యాచ్‌లు, 34 స్టంపింగ్స్ చేశాడు.

రిషభ్ పంత్.. 43 టెస్టుల్లో 149 క్యాచ్‌లు, 15 స్టంపింగ్స్. 31 వన్డేల్లో 27 క్యాచ్‌లు, ఒక స్టంపౌట్. 76 టీ20ల్లో 38 క్యాచ్‌లు, 11 స్టంపింగ్స్ చేశాడు.

# గాయంపై ఇంకా రాని స్పష్టత... ఇంగ్లండ్ సిరీస్‌కు బుమ్రా దూరం..!



**హైదరాబాద్ పెన్ పవర్:** వెన్నునొప్పితో బాధపడుతున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని, ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగే వైట్-బాల్ సిరీస్‌లో విశ్రాంతి తీసుకునే అవకాశం ఉందని సమాచారం. జనవరి 22 నుంచి భారత్ ఐదు టీ20లు, మూడు వన్డేల్లో ఇంగ్లండ్‌తో తలపడనుంది.ఇక తాజాగా ముగిసిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) సిరీస్‌లో బుమ్రా అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌ను భారత్ కోల్పోయినప్పటికీ ఈ స్టార్ పేసర్ 32 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఇక 30 ఏళ్ల బుమ్రా ఈ సిరీస్‌లో మొత్తం 150 ఓవర్లకు పైగా బౌలింగ్ చేయడం విశేషం.

కాగా, బుమ్రా వెన్నునొప్పి గాయం తీవ్రతపై ఇంకా స్పష్టత రాలేదు. దాంతో గ్రేడ్ ఇంకా నిర్ధారించలేదు. బుమ్రా గాయం గ్రేడ్ 1 కేటగిరీలో ఉంటే, రిటర్న్ టు ప్లే (ఆర్‌టీపీ)కి ముందు కనీసం రెండు నుంచి మూడు వారాల విశ్రాంతి అవసరం అవుతుంది. అలాగే గ్రేడ్ 2 గాయం విషయంలో రికవరీకి ఆరు వారాల వరకు సమయం పడుతుంది. కానీ, గ్రేడ్ 3 గాయం విషయంలో మాత్రం కనీసం మూడు నెలల విశ్రాంతి, పునరావాస కార్యక్రమాలు అవసరమవుతాయి. గాయం కాకపోయి ఉన్నా, బుమ్రా స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే టీ20 ద్వైపాక్షిక సిరీస్ కు దూరంగా ఉండేవాడు. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీ దృష్ట్యా అతను కచ్చితంగా ఇంగ్లండ్‌తో 50 ఓవర్ల ఫార్మాట్‌లో మూడు వన్డేలు ఆడేవాడు. అయితే, ఇప్పుడు గాయం కారణంగా ఇందులో (వన్డే సిరీస్) ఆడడం అనుమానంగా మారింది. బుమ్రా ఒకవేళ గాయం నుంచి కోలుకుంటే తన ఫిట్‌నెస్‌ని చెక్ చేసుకోవడానికి ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లోని తన హోమ్‌గ్రౌండ్‌లో ఇంగ్లండ్ తో జరిగే వన్డేలో బరిలోకి దిగుతాడా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఇక భారత్ తమ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో ప్రారంభించనుంది.

# ఛాన్సులివ్వరని పెళ్లి ని వాయిదా వేస్తోన్న బ్యూటీ!?

ప్రస్తుతం ఇండస్ట్రీలో పెళ్లైన భామలకున్న గిరాకీ గురించి తెలిసిందే. పెళ్లి, ప్రసవంతో సంబంధం లేకుండా హీరోయిన్లు అవకాశాలు అందుకుంటున్నారు. ఇంకా చెప్పాలంటే పెళ్లైనే భామలకు ఇచ్చిన ప్రాధాన్యత పెళ్లికాని భామలకు ఇవ్వడం లేదు. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ మూడు ముళ్లు వేయించుకున్న భామలదే అగ్రస్థానం. అయితే ఐశ్వర్యా రాజేష్ మాత్రం పెళ్లి చేసుకుంటే సినిమా అవకాశాలు రావు అనే వాదన తీసుకొచ్చింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమ్మడిని పెళ్లి చేసుకోవచ్చు కదా? అని ప్రశ్నిస్తే! పెళ్లి చేసుకోకపోతే నాలుగు సినిమా అవకాశాలు వస్తాయి అంటుంది ఐశ్వర్య. దీనికి యాంకర్ నాలుగు కాదు నలభై చేయ్. పెళ్లి చేసుకుని సినిమాలు చేయ్ అంది. సినిమాల్లోకి వచ్చిన భర్త పంపిచకపోతే ఎలా అంటే నువ్వు ఇల్లు చూసుకో..నేను సంపాదిస్తానని చెప్పు అంటుంది. అయితే అలాంటి పిల్లగాడు దొరికితే తప్పకుండా చేసుకుంటానని ఐశ్వర్య బధులిస్తుంది.తెలుగు పిల్లగాడైనా పర్వాలేదు..తమిళ పిల్లగాడైనా పర్వాలే! మంచి పిల్లగాడు మాత్రమే కావాలంది. ప్రస్తుతం ఐశ్వర్యా రాజేష్ %–%సంక్రాంతికి వస్తున్నాం%–% సినిమాలో వెంకటేష్ కి భార్య పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఆమె కెరీర్ లో ఇదే పెద్ద అవకాశం. గతంలోనూ కొన్ని తెలుగు సినిమాలు చేసింది. కానీ అగ్ర హీరోతో కలిసి పనిచేసే అవకాశం రావడం ఇదే తొలిసారి. ఈసినిమాపై అమ్మడు చాలా ఆశలు పెట్టుకుంది.సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. అయితే ఐశ్వర్యా రాజేష్ తెలుగు నటి అయినా తమిళనాడులో స్థిరపడింది. కెరీర్ లో ఎక్కువగా కోలీవుడ్ సినిమాలే చేసింది .అక్కడ అమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. మరి సంక్రాంతి రిలీజ్ తర్వాత ఎలా ఫామ్ లోకి వస్తుందో చూడాలి.



ఎల్లో బికినీలో రకుల్ ప్రీత్ విపరీతమైన పోజులు ఇచ్చింది



తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com